# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 10

గురువారం, ఏప్రిల్ 04, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## జన జాతర'కు ప్రియాంక



**హైదరాబాద్:** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పక్షాన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్నారు. ఇందిరాగాంధీ గతంలో ప్రాతినిధ్యం వహించిన మెదక్ లోక్‌సభ స్థానంతో పాటు పార్టీకి విజయావకాశాలున్న పలు చోట్ల ఆమె చురుగ్గా ప్రచారం నిర్వహించే అవకాశాలున్నాయని గాంధీభవన్ వర్గాలు వెల్లడించాయి. ఈసారి ఎన్నికల్లో తెలంగాణ పరిధిలో ఆమె సేవలు వినియోగించుకోవాలని ఏఐసీసీ స్థాయిలో నిర్ణయించిన కారణంగానే ఈనెల 6వ తేదీన తుక్కుగూడలో జరగనున్న 'జనజాతర' సభకు హాజరు కానున్నట్టు సమాచారం. తొలుత ఈ సభకు రాహుల్‌గాంధీ, మల్లికార్జు న ఖర్గే మాత్రమే రావాలని నిర్ణయించినా ప్రియాంకను కూడా పంపాలని ఏఐసీసీ నిర్ణయించింది. తుక్కుగూడ సభతో పాటు లోక్‌సభ ఎన్నికల ప్రచార షెడ్యూల్‌ను - మిగతా 2వ పేజీలో

# 10 లక్షల మందితో తుక్కుగూడ సభ!

### అక్కణ్నుంచే ఎన్నికల జాతీయ మ్యానిఫెస్టో విడుదల.. ఏర్పాట్లు ముమ్మరం చేసిన కాంగ్రెస్

**హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికలకు తెలంగాణ గడ్డ మీద నుంచే జాతీయ ప్రచార శంఖం పూరించాలని కాంగ్రెస్ భావిస్తోంది. గత పదేళ్లుగా కేంద్రంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ ఈ లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించాలనే పట్టుదలతో ఉంది. ఇటీవల తెలంగాణ శాసనసభ ఎన్నికలకు సమరభేరి మోగించిన తుక్కుగూడ వేదిక కలిసివచ్చిందనే సెంటిమెంట్‌తో.. జాతీయస్థాయిలో పార్టీ ఇచ్చే హామీలకు సంబంధించిన మేనిఫెస్టోను ఈ నెల 6న జనజాతర పేరిట అక్కడ నిర్వహించే బహిరంగ సభలో విడుదల చేయాలని అధిష్ఠానం నిర్ణయించింది.



**ఏర్పాట్లపై సీఎం దిశా నిర్దేశం**

సభకు అన్ని గ్రామాలు, పట్టణాల నుంచి ప్రజలు తరలిరావాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. లోటుపాట్లు జరగకుండా అందుకు ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఇప్పటికే నేతలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సభకు జనాలను తరలించేలా వాహనాలు, ఇతర సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ నేపథ్యంలో దాదాపు పది లక్షల మంది జనజాతరకు హాజరవుతారని కాంగ్రెస్ పార్టీ అంచనా వేస్తోంది. ఎండ వేడి ఎక్కువగా ఉన్నందున సభకు హాజరయ్యే వారికి తాగునీరు, మజ్జిగతోపాటు ఇతర సదుపాయాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తుక్కుగూడలోని 60 ఎకరాల మైదానం పక్కనే వాహనాల పార్కింగ్‌కు సుమారు 300 ఎకరాల స్థలం అందుబాటులో ఉండగా..ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.

**ఎన్నికల ప్రచారం..నేతలకు సమన్వయ బాధ్యతలు**

పార్లమెంటు ఎన్నికల ప్రచార ప్రణాళికల అమలు సమన్వయకర్తలుగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక్కో నేతను పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నియమించారు. వీరి పేర్ల జాబితాను పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ బుధవారం విడుదల చేశారు. ఆదిలాబాద్, ఖానాపూర్, బాన్సువాడ, ఎల్.బి.నగర్, మహేశ్వరం, అంబర్‌పేట, గోషామహల్, గద్వాల, ఆలంపూర్, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, ఆలేరు, డోర్నకల్, సత్తుపల్లి, కొత్తగూడెం, భద్రాచలం నియోజకవర్గాలకు ఇద్దరు చొప్పున, పినపాకకు ముగ్గురు సమన్వయకర్తలను నియమించారు. గ్రామస్థాయిలో ప్రచారాన్ని ఎప్పటికప్పుడు వీరు పర్యవేక్షించాలని నిర్దేశించారు.

**సైబర్ నేరగాళ్ల వలపై అప్రమత్తంగా ఉండాలి**

కాంగ్రెస్ పార్టీ తరపున పార్లమెంటు ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థుల నుంచి డబ్బు దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు ప్రయత్నిస్తున్నారని పార్టీ వర్గాలు బుధవారం తెలిపాయి. 'పార్టీ కార్యాలయం నుంచి మాట్లాడుతున్నామని, నామినేషన్ దాఖలుకు అవసరమైన బీఫారం పంపడానికి డబ్బు జమచేయాలంటూ' సైబర్ నేరగాళ్ల నుంచి ఫోన్‌కాల్స్ వస్తున్నాయని పేర్కొన్నాయి. 'పలువురు అభ్యర్థులు అనుమానంతో గాంధీభవన్‌ను సంప్రదిస్తున్నారు. పార్టీ తరపున డబ్బు కోసం ఎవరూ అలా ఫోన్లు చేయరు. అలాంటి ఫోన్‌కాల్స్‌కు స్పందించవద్దని సూచిస్తున్నాం' అని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## టెలిగ్రాఫ్ చట్టం ఉల్లంఘన జరిగి ఉంటే చర్యలు

### ఫోన్ ట్యాపింగ్‌పై కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకుర్

### ఏపీ అభివృద్ధికే తెదేపా, జనసేనలతో కూటమని వెల్లడి

**దిల్లీ:** తెలంగాణలో టెలిగ్రాఫ్ చట్టాన్ని ఉల్లంఘించి ఫోన్ ట్యాపింగ్ చేసిఉంటే కేంద్రం చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటుందని కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి అనురాగ్ సింగ్ ఠాకుర్ స్పష్టం చేశారు. ఎవరి ఫోన్‌నైనా ట్యాప్ చేయాలంటే తప్పనిసరిగా ప్రత్యేక అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఆయన బుధవారం దిల్లీలోని తన నివాసంలో ప్రాంతీయ పత్రికల మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని పరిస్థితులపైనా స్పందించారు. "దక్షిణాదిలో




ఈసారి ఎన్డీయే ఇప్పటివరకూ లేనంత గరిష్ఠ సంఖ్యలో సీట్లు గెలుచుకుంటుంది. తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఎక్కువ సీట్లు గెలుచుకోవడానికి చాలా అవకాశాలున్నాయి. తెలంగాణలో రెండంకెల సంఖ్యలో గెలుచుకోబోతున్నాం. గత భారాస ప్రభుత్వానికి వ్యతిరేకంగా భాజపా చేసిన పోరాటమే అందుకు కారణం. కేసీఆర్ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన పార్టీ భాజపా ఒక్కటే. దానివల్లే మా ఓటు బ్యాంకు 7% నుంచి 14%కి పెరిగింది. రాష్ట్రానికి మేలు జరగాలంటే లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి, భాజపాకు - మిగతా 2వ పేజీలో

## బీఆర్‌ఎస్‌ను వీడిన నేతలు 4వ స్థానంలో ఉంటారు

### మంత్రులకు హరీశ్‌రావు సవాల్

**యాదాద్రి:** ఆరు గ్యారంటీలపై మంత్రులు చర్చకు సిద్ధంగా ఉన్నారా అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సవాల్ విసిరారు. ఎన్నికల హామీలను అమలు చేయని కాంగ్రెస్ నిజస్వరూపం ప్రజలకు తెలిసిందని, ఆ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బుధవారం భువనగిరిలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశంలో హరీశ్ మాట్లాడారు. ప్రభుత్వంలోని పెద్దలు పాలనను పక్కనబెట్టి బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ కండువాలు కప్పే పనిలో బిజీగా ఉన్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్, కడియం కావ్య, రంజిత్‌రెడ్డి, పట్నం సునీత నాలుగో స్థానంలో ఉంటారని జోస్యం చెప్పారు. పార్టీ మారుతున్న స్వార్థపరులను ఓడించాలని కార్యకర్తలు కసితో ఉన్నారని హరీశ్‌రావు చెప్పారు.



**రాహుల్ సంతకాన్నే ఫోర్జరీ చేసిన ఘనుడీయన**

భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాహుల్ గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేసిన ఘనుడని హరీశ్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల కోడ్ అడ్డం పెట్టుకుని హామీలను - మిగతా 2వ పేజీలో

# చనిపోయిన రైతుల వివరాలు సీఎంకు పంపిస్తా

### చట్ట వ్యతిరేక వ్యవహారాలు, ఫోన్ ట్యాపింగ్‌తో నాకు సంబంధం లేదు

### కొండా సురేఖ మెదడులేని విమర్శలు చేస్తోంది: మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్:** 'నాకు ఎలాంటి చట్ట వ్యతిరేక వ్యవహారాలతో, ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధం లేదు. ఫోన్ ట్యాపింగ్ అంటూ లీకు వీరుడు రేవంత్‌రెడ్డి నా వ్యక్తిత్వ హననానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. ఆయనకు మీడియా సమావేశం పెట్టి ఆధారాలు బయట పెట్టే దమ్ము లేదు. పోలీసు రిమాండులో ఉన్న వారి ఫోన్ల నుంచి కూడా లీకులు వస్తున్నాయి. నేను ఎవరో హీరోయిన్లను బెదిరించినట్లు మంత్రి కొండా సురేఖ మెదడు లేని విమర్శలు చేస్తోంది. ఇలాంటి దిక్కుమాలిన పనులు చేయాల్సిన కర్మనాకేంటి? ఎవరి ఫోన్లు ట్యాపింగ్ చేయాల్సిన, బెదిరించాల్సిన అవసరం మాకు లేదు. అడ్డగోలుగా చెత్త మాటలు మాట్లాడితే మంత్రి అయినా ముఖ్యమంత్రి అయినా తాటతీస్తాం.. న్యాయపరంగా ఎదుర్కొంటాం..'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు హెచ్చరించారు. బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌లో బుధవారం పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.

**ట్యాపింగ్‌పై 2004 నుంచే విచారణ జరిపించాలి**

'2011లో కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎంగా ఉన్నపుడు, అప్పుడు ఎంపీలుగా ఉన్న రాజగోపాల్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు తమ ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నాడని ఆరోపించారు. అందువల్ల విచారణ పరిధి పెంచి 2014 నుంచి కాదు 2004 నుంచి ట్యాపింగ్ అంశంపై విచారణ జరిపించాలి. పోలీసు అధికారులు మహేందర్‌రెడ్డి, శివధర్‌రెడ్డి, రవిగుప్తా తదితరులు 2014కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ కీలక పోస్టుల్లో పనిచేశారు. కేసీఆర్ మాత్రమే బాధ్యులు అని లీకులు ఇస్తున్నవారు ఆ అధికారులను ఎందుకు విచారణకు పిలవడం - మిగతా 2వ పేజీలో



## ప్రతిష్టాత్మకంగా తీసుకుందాం...



### మెదక్ లోక్‌సభ నియోజకవర్గ సమీక్షలో సీఎం

**హైదరాబాద్:** దివంగత ప్రధాని ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంటు స్థానం ఈసారి కాంగ్రెస్ పార్టీ ఖాతాలోకే రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడు ఎ.రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లోని నేతలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కోరారు. అందరూ కలిసికట్టుగా పనిచేయడం ద్వారా మెదక్ స్థానంలో పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని స్పష్టం చేశారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో మెదక్ - మిగతా 2వ పేజీలో

## ఎంతటి పెద్దవారైనా వదిలిపెట్టం

### బీజేపీ ఎందుకు సుమోటోగా తీసుకోవడం లేదు?

### తప్పుచేసిన వారిని జైలుకు పంపుతాం

### నీటిపారుదల, విద్యుత్‌శాఖల్లో అవినీతిపై నిగ్గు తేలుస్తాం

### మంత్రులు పొంగులేటి, శ్రీధర్‌బాబు

**రంగారెడ్డిజిల్లా:** 'ఇండియన్ టెలికం యాక్ట్‌పై కేంద్రానికి పూర్తి అధికారం ఉంది. ఫోన్ ట్యాపింగ్ కేసును సుమోటోగా స్వీకరించొచ్చు. కానీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ కేసును ఎందుకు సుమోటోగా తీసుకోవడం లేదు? ఆ పార్టీ నేతలు అవగాహన రాహిత్యంతో ప్రత్యక్షంగా కాంగ్రెస్‌పై అడ్డగోలు ఆరోపణలు చేస్తూ..పరోక్షంగా బీఆర్ఎస్‌కు సహకరిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న వారు ఎంతటి పెద్దమనుషులైనా వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఈ విషయంలో చట్టం తనపని తాను చేసుకుని పోతోంది'అని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబులు స్పష్టం చేశారు. తుక్కుగూడలో ఈ నెల 6న కాంగ్రెస్ నిర్వహించ తలపెట్టిన జనజాతర మహాసభ ఏర్పాట్లను బుధవారం వారు పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. పూర్తి వివరాలు వారి మాటల్లోనే...బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అడ్డగోలుగా వ్యవహరించింది. మా ఫోన్లు కూడా ట్యాప్ చేసింది. వీటిని అడ్డం పెట్టుకొని అక్రమ వసూళ్లకు పాల్పడింది. ఈ ఫోన్ ట్యాపింగ్ వెనుక - మిగతా 2వ పేజీలో



# నీటి ఎద్దడి లేకుండా..

### తక్షణ కార్యాచరణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళిక

### మంచినీటి సరఫరా పర్యవేక్షణకు పది మంది ఐఏఎస్‌లు

### రేపు 'దిగువ మానేరు'కు నీటి విడుదల

### పురపాలికలకు రూ.30 కోట్లు

**హైదరాబాద్:** వేసవి నేపథ్యంలో తాగునీటి ఎద్దడి నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లాల వారీగా మంచినీటి సరఫరా పర్యవేక్షణకు పది మంది ఐఏఎస్‌లను ప్రత్యేక అధికారులుగా నియమించి, బాధ్యతలు అప్పగించింది. తక్షణం కార్యాచరణకు దిగాలని వారికి స్పష్టం చేసింది. మరోవైపు రాష్ట్రంలోని పురపాలికల్లో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రణాళికలను రూపొందించింది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో నీటి సరఫరాకు వెంటనే రూ.30 కోట్ల విడుదలకు నిర్ణయించింది. అవసరాలకు అనుగుణంగా.. జలాశయాలకు నీటి విడుదల, ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా, బోరుబావుల వినియోగం తదితర చర్యలకు కార్యాచరణ చేపట్టింది.

**తక్షణం నిధులు..:** గత ఆరు నెలలుగా వర్షాభావ పరిస్థితులతో రిజర్వాయర్లలో నీటిమట్టం అడుగంటింది. భూగర్భ జలాలు సైతం తగ్గిపోతున్నాయి. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో పలు పురపాలికల పరిధిలో తాగునీటి ఎద్దడి నెలకొనే అవకాశం ఉందని అధికారులు గుర్తించారు. దీంతో తాగునీటికి సమస్యలు ఎదురుకాకుండా ప్రభుత్వం కార్యాచరణను రూపొందించింది. మంచినీటి సరఫరాకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. తాగునీటి కొరత ఉన్న ప్రాంతాల్లో ప్రైవేటు బోర్లను అద్దెకు తీసుకోవాలని ఆదేశాలిచ్చింది. నిరుపయోగంగా ఉన్న బోర్లలోని పూడిక తీయాలని, సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా పంపిణీ చేయాలని తెలిపింది. నిధుల కొరత లేకుండా 12 మున్సిపల్ కార్పొరేషన్లకు రూ.7 కోట్లు, 130 మున్సిపాలిటీలకు రూ.23 కోట్లను తక్షణం విడుదల చేయాలని ఆర్థిక శాఖకు ఉత్తర్వులు జారీ చేసింది.



**రిజర్వాయర్లకు నీళ్లు..:** పట్టణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు పలు ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఖమ్మం, నల్గొండ, కరీంనగర్ ప్రాంతాల్లోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు నిండుకున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల రిజర్వాయర్లను నీటితో నింపేందుకు ప్రణాళిక రూపొందించింది. ఖమ్మం, నల్గొండ పట్టణాల్లో నీటిఎద్దడి నివారణకు గాను పాలేరు, ఉదయ సముద్రం రిజర్వాయర్లకు సోమవారమే నాగార్జునసాగర్ నుంచి నీటిని విడుదల చేశారు. కరీంనగర్ ప్రజల దాహార్తిని తీర్చేందుకు దిగువ మానేరు డ్యామ్‌కు మిడ్ మానేరు డ్యామ్ నుంచి శుక్రవారం నీటిని - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, ఏప్రిల్ 04, 2024

# ఎంతటి పెద్దవారైనా వదిలిపెట్టం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నవారు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదు. వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం ఖాయం. ప్రాజెక్టులు, విద్యుత్ కొనుగోళ్ల పేరుతో తిన్న కమీషన్లు కక్కిస్తాం. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని వారు కొల్లగొట్టిన ప్రభుత్వ, అసైన్డ్, భూదాన్, వక్ఫ్, సీలింగ్ భూములను వెనక్కి తీసుకుంటాం. ఆర్థిక దోపిడికి పాల్పడిన వారికి జైలుకు పంపిస్తాం. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో.. మీరు మా తాట తీయడం కాదు.. ప్రజలే మీ తాట తీస్తారు అని హెచ్చరించారు.

**కర్రుకాల్చి వాత పెట్టినా సిగ్గురాలే:** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.. కరు వొచ్చిందని బీఆర్ఎస్ నేతలు పదేపదే ప్రచారం చేస్తున్నారు. కరువుకు కాంగ్రెస్‌కు సంబంధం ఏమిటీ? కాంగ్రెస్ డిసెంబర్ 7న అధికారంలోకి వచ్చింది. నాటి నుంచి నేటి వరకు వర్షపు చినుకు కురవలేదు. వర్షాకాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది. ఈ ఏడాది 56 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని సెప్టెంబర్ 5న త్రిసభ్య కమిటీ ప్రకటించింది. ఉన్న నీటి నిల్వలను జాగ్రత్తగా వాడుకోవాలని కేఆర్ఎంబీ కమిటీ ముందే హెచ్చరించింది. అయినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. బీఆర్ఎస్ పాలనలో కరువొస్తే...కాంగ్రెస్‌కు అంటగట్టే ప్రయత్నం చేస్తుంది. ప్రజలు తెలివైనవారు. ఎవరు ఏమిటో వారికి తెలుసు. ఇప్పటికే ఒకసారి కర్రుకాల్చి వాతపెట్టారు. అయినా సిగ్గురాలే. మళ్లీ వారికి వాతపెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

**జనజాతరకు భారీగా తరలిరావాలి:** అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఇదే తుక్కుగూడ వేదికగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రకటించింది. ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చింది. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుంది. ఇదే స్ఫూర్తితో ఇదే వేదికపై నుంచి ఈ నెల 6న కాంగ్రెస్ జాతీయ గ్యారంటీలను ప్రకటించనుంది. ఏఐసీసీ ముఖ్యనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ ముఖ్య అతిథులుగా హాజరుకానుండటంతో కాంగ్రెస్ పార్టీ ఈ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఐదు లక్షల మందికి తగ్గకుండా సభకు తరలించాలని నిర్ణయించింది. సభలో మహిళలకు పెద్దపీట వేయబోతున్నాం. వారికి ప్రత్యేక క్యాబిన్లు ఏర్పాటు చేస్తున్నాం. సభను విజయవంతం చేసేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసుకున్నాం'అని మంత్రులు వివరించారు. ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ నేత దేప భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జన జాతర'కు ప్రియాంక

(మొదటి పేజీ తరువాయి)

ఏఐసీసీతో సమ న్వయం చేసే బాధ్యతలను టీపీసీసీ ముఖ్య నేతలకు అప్పగించినట్లు తెలుస్తోంది.

**మేనిఫెస్టో.. మరుసటి రోజే:** తుక్కుగూడ సభను టీపీసీసీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. దేశ వ్యాప్తంగా జరిగే లోక్‌సభ ఎన్నికల కోసం ఈనెల ఐదో తేదీన మేనిఫెస్టో విడుదల చేసిన మరుసటి రోజే తుక్కుగూడలో సభ జరుగుతుండడం, సభకు రాహుల్, ప్రియాంక, ఖర్గే తదితర ముఖ్యులు హాజరు కానున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున జనసమీకరణ చేపట్టాలని భావిస్తోంది. భారీ జనసందోహం మధ్య లోక్‌సభ ఎన్నికలకు తెలంగాణ గడ్డ నుంచే ఏఐసీసీ జంగ్ సైరన్ మోగిస్తుందని టీపీసీసీ వర్గాలు చెపుతున్నాయి. ఈ సభలో పార్టీ మేనిఫెస్టోతో పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలుచేయనున్న ఐదు గ్యారంటీలను తెలుగులో విడుదల చేయనున్నారు.

**అచ్చొచ్చిన చోట.. పది లక్షల మందితో:** తుక్కుగూడలోని 60 ఎకరాల విశాలమైన మైదానంలో జన జాతర బహిరంగ సభ నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ ఏర్పాట్లు చేస్తోంది. మైదానం పక్కనే వాహనాల పార్కింగ్ కోసం 300 ఎకరాల స్థలాన్ని అందుబాటులో ఉంచారు. ఈ సభకు కనీసం పదిలక్షల మంది హాజరవుతారని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. ఆదిలాబాద్ నుంచి ఆలంపూర్ వరకు, జహీరాబాద్ నుంచి భద్రాచలం వరకు పెద్ద ఎత్తున పార్టీ కేడర్ తరలివచ్చేలా ఎక్కడికక్కడ ఏర్పాట్లుచేస్తున్నారు. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు ఈ సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కూడా తుక్కుగూడ నుంచే రేవంత్ నేతృత్వంలో టీపీసీసీ ఎన్నికల సమర శంఖాన్ని పూరించింది. తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా గత ఏడాది సెప్టెంబర్ 17న ఇక్కడ నిర్వహించిన సభకు సోనియాగాంధీ హాజరై ఆరు గ్యారంటీలను ప్రకటించారు. విజయభేరి పేరుతో సభ నిర్వహించిన ఈ ప్రాంతం కలిసివచ్చిందని, తెలంగాణలో అధికారంలోకి తెచ్చిన ప్రారంభ సభ ప్రాంతాన్నే లోక్‌సభ ఎన్నికల కోసం ఎంచుకున్నామని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఈ సభ స్ఫూర్తితోనే దేశంలో పదేళ్లనియంతృత్వ, అప్రజాస్వామిక బీజేపీ పాలనకు తెరదించుతామని చెబుతున్నాయి.

**ఆసక్తి రేపుతున్న రేవంత్ వ్యాఖ్యలు:** గత ఎన్నికలకు ముందు తుక్కుగూడలో నిర్వహించిన సభలోనే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చి తీరుతుం దని అప్పటి పీసీసీ అధ్య క్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. డిసెంబర్ 9న కొలువుదీరే ప్రజాప్రభుత్వ ప్రమాణ స్వీకారానికి అందరూ ఆహ్వానితులేనని చెప్పుకొచ్చారు. ఈనెల 6న జరిగే సభ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించేందుకు రెండురోజుల కిందట తుక్కుగూడకు వచ్చిన సీఎం.. జూన్ 9న ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ప్రకటించారు. దీంతో తుక్కుగూడ వేదికగా రేవంత్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.

# వ్యవసాయ రంగ పరిశోధనలకు ప్రోత్సాహం

## క్లైమేట్ సెన్స్ కంపెనీ ప్రతినిధులతో మంత్రి భేటీ



**హైదరాబాద్:** వ్యవసాయ రంగంలో రైతులకు లబ్ధి చేకూర్చే విస్తృత పరిశోధనలను ప్రోత్సహిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అమెరికాకు చెందిన క్లైమేట్ సెన్స్ కంపెనీ ప్రతినిధులు జార్జి రేమండ్, ఫిలిప్ జాక్‌లు మంత్రిని బుధవారం ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా పునరుత్పాదక వ్యవసాయం, సేంద్రీయ ఎరువుల వాడకం, వరిలో కర్బన ఉద్గారాలను తగ్గించే పరిశోధనల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. సెన్సార్ల వినియో గంతో వరిసాగు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను వారు వివరించారు.

# మత్తుమందుల నివారణకు కలిసికట్టుగా కృషి చేయాలి: డీజీపీ రవిగుప్తా

**హైదరాబాద్:** రాష్ట్రంలో మాదకద్రవ్యాల నివారణకు కలిసికట్టుగా కృషి చేయాలని డీజీపీ రవిగుప్తా దర్యాప్తు సంస్థలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కొటిక్స్ బ్యూరో (టీఎస్ న్యాబ్) ఆధ్వర్యంలో మత్తుమందుల కేసుల దర్యాప్తు పటిష్ఠంగా జరిగేలా చూసేందుకు శిక్షణ కార్యక్రమం బుధవారం బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో మొదలైంది. పోలీసులతో పాటు ఆబ్కారీ, సికింద్రాబాద్ రైల్వే పోలీస్, అదనపు పీపీ, సహాయ పీపీలకు ఈ శిక్షణ నిర్వహించారు.

# నీటి ఎద్దడి లేకుండా..

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేయాలని నిర్ణయించారు.

**30 వేల బోర్ల ద్వారా..:** రాష్ట్రంలో గ్రేటర్ హైదరాబాద్ సహా అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో పవర్ బోర్లు, బోరు బావులు 30 వేల వరకు ఉన్నట్లు ఉన్నతాధికారి ఒకరు 'ఈనాడు'తో చెప్పారు. వాటి నుంచి అన్ని పట్టణాలకూ తాగునీటిని సరఫరా చేయాలని ప్రభుత్వం అధికారులకు స్పష్టం చేసింది. ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రైవేటు బోర్లు, బోరు బావులను గుర్తించి వేసవి మూడు నెలల కాలానికి అద్దెకు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేసింది. అన్ని పురపాలికల్లో కలిపి 300 వరకు నీటి సరఫరా ట్యాంకర్లు ఉన్నాయి. వీటిద్వారా నీటి సరఫరా చేయాలని.. అవసరమైతే కావాల్సినన్ని ట్యాంకర్లను అద్దెకు తీసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ట్యాంకరు ద్వారా నీటికి ప్రజల నుంచి వినతులు వచ్చిన 12 గంటల్లోగా సరఫరా చేసేందుకు వీలుగా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని అధికారులకు స్పష్టం చేసింది.

### వెంటనే జిల్లాలకు ప్రత్యేక అధికారులు..

రాష్ట్రంలో జిల్లాలవారీగా నగరాలు, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సరఫరా పర్యవేక్షణకు పది మంది ఐఏఎస్‌లను ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. ఆయా అధికారులు తమకు కేటాయించిన జిల్లాలను వెంటనే సందర్శించాలని, సంబంధిత జిల్లాల కలెక్టర్లు, రాష్ట్రస్థాయి అధికారుల సమన్వయంతో తాగునీటి పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. వచ్చే జులై నెలాఖరు వరకూ ప్రతి రోజూ అన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా సజావుగా సాగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ అధికారులు వచ్చే రెండు నెలల పాటు సెలవులు పెట్టవద్దని, ఆ సమయంలో మంచినీటి సరఫరాకు అవసరమైన చర్యలపైనే దృష్టి సారించాలని సూచించారు. సీఎస్ ఆదేశాల మేరకు ఆయా అధికారులు బుధవారమే జిల్లాలకు బయల్దేరి వెళ్లారు.

# టెలిగ్రాఫ్ చట్టం ఉల్లంఘన జరిగి ఉంటే చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఓటేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారు. రాష్ట్ర పునర్విభజన సమయంలో తెలంగాణకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేశాం. రైలు, రోడ్డు ప్రాజెక్టులు చాలా ఇచ్చాం. గిరిజన విశ్వవిద్యాల యానికి భూమి ఇవ్వడానికి గత కేసీఆర్ ప్రభుత్వం ఆరేళ్లు స్పందించకపోవడం వల్లే ఆలస్యం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన తప్పునకు కేంద్రాన్ని బాధ్యుల్ని చేయకూడదు.

### 8 మంది ఎమ్మెల్యేలతో ప్రభుత్వాన్ని ఎలా కూల్చగలం?

తెలంగాణ ప్రభుత్వాన్ని కూల్చేస్తామని మా పార్టీ నాయకులెవరూ అనలేదు. అక్కడ ప్రభుత్వం ఏర్పాటుకు 61 మంది ఎమ్మెల్యేలు కావాలి. మాకు 8 మంది మాత్రమే ఉన్నారు. ఇంతమందితోనే ప్రభుత్వాన్ని ఎలా కూల్చగలుగుతాం. భాజపా, భారాసలు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రయత్నిస్తున్నాయన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదు. బురదచల్లడం కాంగ్రెస్‌కు వెన్నతోపెట్టిన విద్య. ఇదివరకు కవితను అరెస్ట్ చేయలేదని ఆరోపించారు. ఇప్పుడు అరెస్ట్ చేస్తే ఎందుకు చేశారని ప్రశ్నిస్తున్నారు. ఏదో ఒక వాదనకు కట్టుబడి ఉండాలి తప్ప అటూ, ఇటూ మాట్లాడకూడదు.

### భారాస.. ఫామ్‌హౌస్ పార్టీ

భారాస పుట్టినప్పటి నుంచి పార్టీలో ఉన్న నేతలు వదిలిపోతు న్నారు. దాన్ని మేం ఏదో చేయాల్సిన అవసరమే లేదు. భారాసను వదిలినవారు భాజపాలోకే రావడం లేదు. కాంగ్రెస్‌లోనూ చేరుతున్నారు. భారాస ఒక కుటుంబానికి చెందిన ఫామ్‌హౌస్ పార్టీ. ఎన్నికైన ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రిని కలవాల్సి ఉం టుంది. ముఖ్యమంత్రి ఆఫీసుకే రాకపోతే ఫామ్‌హౌస్ వరకు ఎంతమంది పోగలుగుతారు? ఆ బాధను భరించలేకే ఆ పార్టీ నాయకులు వీడిపోతున్నారు.

### ఏపీ ప్రజలు ప్రత్యామ్నాయం కోరుకుంటున్నారు..

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ సమయం నుంచి ప్రస్తుత ప్రధాని మోదీ వరకు చంద్రబాబునాయుడుతో కలిసి పనిచేసిన అనుభవం ఉంది. కూటమి రెండుసార్లు కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు ఏర్పాటు చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో భాజపాతో పొత్తు లేకపోతే కూటమి అసంపూర్తిగా ఉంటుందని, కలిసి పోటీ చేస్తే మరింత శక్తిమంతంగా తయారవుతుందని చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్ భావించి ఉండొచ్చు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నారు. రాష్ట్రంలో నిర్మాణాత్మకమైన మౌలిక వసతులు కల్పించలేదు. పరి శ్రమలూ తీసుకురాలేదు. గుజరాత్ తర్వాత సుదీర్ఘ తీరప్రాంతం ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో అద్భుతాలు సృష్టించేందుకు ఉన్న అవకాశా లను వైకాపా ప్రభుత్వం ఉపయోగించుకోలేకపోయింది. రూ.వేల కోట్ల అప్పులు చేసి ఏపీని పూర్తిగా అప్పుల ఊబిలోకి తోసింది. అప్పులకు కేంద్రాన్ని బాధ్యుల్ని చేయలేరు. కొవిడ్ సమయంలో అన్ని రాష్ట్రాలకూ అప్పుల పరిధిని 3% నుంచి 3.5%కి పెంచాం. వివిధ షరతులకు లోబడి అదనపు రుణాలు తీసుకోవడానికీ అన్ని రాష్ట్రాలకూ కేంద్రం అవకాశం ఇచ్చింది. సంస్కరణల ఆధారంగా ప్రోత్సాహకాలు అందించింది. అంతే తప్ప ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక వెసులుబాట్లు కల్పించలేదు.

# బీఆర్ఎస్‌ను వీడిన నేతలు 4వ స్థానంలో ఉంటారు

(మొదటి పేజీ తరువాయి)

అమలు చేయకపోగా అబద్ధాలు మాట్లాడుతు న్నారని విమర్శించారు. నిరుద్యోగులకు రూ.4 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని రేవంత్‌రెడ్డి, ప్రియాంకా గాంధీ ఈ భువనగిరిలోనే హామీ ఇచ్చారని, కానీ అలాంటి హామీనే ఇవ్వలేదని అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి చెప్పారని ఆరోపించారు. కాంగ్రెస్ వైఫల్యాలతో పాటు కాంగ్రెస్‌కు ఓటేస్తే నష్టపోతామన్న విషయం అర్థమయ్యేలా ప్రజలకు వివరించాలని కార్యకర్తలను కోరారు. దేవుడిని అడ్డంపెట్టుకుని బీజేపీ ఓట్లు అడుగుతోందనీ, దేవుడి పేరుతో ఎన్నాళ్లు రాజకీయాలు చేస్తారని ప్రశ్నించారు. తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుం దనీ, బీఆర్ఎస్ కార్యకర్తలు అక్రమ కేసుల గురించి దిగులు చెందవద్దని, కేసుల పరిష్కారా నికి తెలంగాణ భవన్‌లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తున్నామని హరీశ్ భరోసానిచ్చారు. కార్యకర్త లంతా కలిసి నలభై రోజులు కష్టపడితే భువన గిరిలో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుస్తా రని జోస్యం చెప్పారు. సమావేశంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయిన రైతుల వివరాలు సీఎంకు పంపిస్తా

(మొదటి పేజీ తరువాయి)

లేదు. గతంలో నా ఫోన్ మీదా నిఘా ఉన్నట్లు ఆపిల్ సంస్థ నుంచి మెసేజ్ వచ్చింది. ఫోన్ ట్యాపింగ్ అంటూ యూ ట్యూబ్‌లు, పనికి మాలిన ఛానళ్లకు రిమాండు రిపోర్టు పేరిట లీకులు ఇస్తున్నారు..'అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం

'రుణమాఫీపై వెకిలిగా నవ్వుతున్న రేవంత్‌రెడ్డి మొగోడు అయితే రైతులకు ఊరటనివ్వాలి. కాళేశ్వరం, గొర్రెలు..బర్రెల స్కీంలో అవినీతి, ఫోన్ ట్యాపింగ్ అంటూ రోజుకో అంశం తెరమీదకు తెస్తూ ప్రజల దృష్టిని మళ్లించేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నాడు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై స్పీకర్ చర్యలు తీసుకోని పక్షంలో ఇద్దరి పదవులు ఊడగొట్టేందుకు హైకోర్టు, సుప్రీంకోర్టు దాకా వెళ్లి న్యాయ పోరాటం చేస్తాం. రాష్ట్రంలో ఆత్మహత్యలకు పాల్పడిన 218 మంది రైతుల వివరాలను వెంటనే సీఎం రేవంత్‌రెడ్డికి పంపిస్తాం. గతంలో ప్రకటించినట్టుగా ఒక్కో రైతు కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి..'అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### నీటి నిర్వహణ చేత కావడం లేదు

'రాష్ట్రంలో సాగు, తాగునీటి సమస్య తీవ్ర స్థాయికి చేరుకోవడంతో మహిళలు ఖాళీ బిందెలతో ధర్నాలు చేస్తున్నారు. ఢిల్లీకి ధన వనరులు తరలిస్తున్న రేవంత్‌రెడ్డికి జలరాశులు తరలింపునకు ఓపిక లేదు. బీఆర్ఎస్ పాలనలో రూ.38 వేల కోట్లతో మిషన్ భగీరథ పూర్తి చేయడంతో పాటు హైదరాబాద్ నగరానికి వచ్చే 50 ఏళ్ల పాటు తాగునీటి కొరత రాకుండా చేశాం. రాష్ట్రంలో 14 శాతం అధిక వర్షపాతం నమోదైనా నీటి నిర్వహణ చేత కావడం లేదు. హైదరాబాద్‌కు తాగునీటిని అందించే నాగార్జునసాగర్, హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్, ఎల్లంపల్లిలో నీళ్లు ఉన్నా ప్రజలు ట్యాంకర్లు బుక్ చేసుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. తాగునీటి కోసం ఢిల్లీని దేబిరించాల్సిన పరిస్థితిని రేవంత్ ప్రభుత్వం కల్పించింది.

### బోనస్ ఇవ్వాల్సి వస్తుందని పంటలు ఎండబెట్టారు

కాళేశ్వరం నీళ్లను దాచి పెట్టడంతో లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. మేడిగడ్డకు మరమ్మతులు చేసి ఉంటే సాగు, తాగునీటి కష్టాలు ఉండేవి కావు. పంటలు పండితే బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే కుట్రతోనే పంటలను ప్రభుత్వం ఎండబెట్టింది. కాంగ్రెస్‌కు హైదరాబాద్ నగర ఓటర్లు ఓటు వేయలేదనే కక్షతోనే నీటి సరఫరా చేయడం లేదు. తాగునీటి సమస్యపై అవసరమైతే జలమండలి ఎదుట ధర్నా చేస్తాం. ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌పై కాకుండా వాటర్ ట్యాపింగ్‌పై దృష్టి పెట్టాలి..'అని కేటీఆర్ డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, మాగంటి గోపీనాథ్, కేపీ వివేకానంద, పార్టీ నాయకులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా తీసుకుందాం...

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభ పరిధిలోని నేతలతో సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. మంత్రులు దామోదర రాజ నర్సింహ, కొండా సురేఖతోపాటు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, పార్టీ నేతలు కాటా శ్రీనివాస్‌గౌడ్, ఆవుల రాజిరెడ్డి, చెరు కు శ్రీనివాస్‌రెడ్డి, పూజల హరికృష్ణ, ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు. సమీక్షలో భాగంగా రేవంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని, బీజేపీని కూడా ప్రజలు ఆదరించే పరిస్థితి లేదని వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రచారాస్త్రాలుగా చేసుకుని ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని కోరారు. మెదక్ పార్లమెంటుపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పని చేయాలనీ, నేతలు, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకోవడం ద్వారా పార్టీ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# సంగారెడ్డి ఫ్యాక్టరీలో పేలిన రియాక్టర్..

# ఏడుగురు కార్మికుల మృతి

**సంగారెడ్డి:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం.. చందాపూర్ గ్రామంలో ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఎస్‌బీ ఆర్గానిక్ ఫ్యాక్టరీలో భారీ శబ్దంతో రియాక్టర్ పేలింది. పేలుడు ధాటికి కంపెనీలో పనిచేసే మేనేజర్ రవితోపాటు ఆరుగురు కార్మికులు దుర్మరణం పాలయ్యారు. మరో 10 మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రియాక్టర్ పేలుడుతో కార్మికులు వందల మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాక సిబ్బంది ఫైరింజన్లతో మంటల్ని ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. దుర్ఘటన జరిగిన సమయంలో కంపెనీలో 50 మంది కార్మికులు పని చేస్తున్నారు. మంటల్లో చిక్కుకున్న బాధితులు కాపాడాలంటూ ఆర్తనాదాలు చేస్తున్నారు. అయితే ఒక రియాక్టర్ నుంచి మరో రియాక్టర్‌కు మంటలు వ్యాపించాయి.దీంతో ఇంకో రియాక్టర్ పేలితే ప్రమాదం మరింత త్రీవతరం అయ్యే అవకాశం ఉందని అధికారులు



చెబుతున్నారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు పరిశ్రమ పరిసరాల నుంచి ప్రజల్ని ఖాళీ చేయిస్తున్నారు. గాయపడిన క్షతగాత్రుల్ని సిబ్బంది అత్యవసర చికిత్స కోసం సంగారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలిస్తున్నారు.

**సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి:** ఎస్‌బీ ఆర్గానిక్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వెంటనే ఘటన స్థలానికి వెళ్ళి సహాయక చర్యలను పర్యవేక్షించల్సిం దిగా ఫైర్ సర్వీసెస్ డి.జి. నాగిరెడ్డిని ఆదేశించారు. బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందించడానికి అన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్, ఎస్పీని కోరారు. పరిశ్రమ ప్రమాదంపై సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందజేయాలని జిల్లా అధికారులకు సూచించారు. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు.

### మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే హరీష్ రావు సానుభూతి

సంగారెడ్డి పరిశ్రమలో రియాక్టర్ పేలి కార్మికులు మృతి చెందిన ఘటనపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు ఈవీఎంలు, వీవీప్యాట్ల్ సమీక్ష

## మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

## జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక

## గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సమీక్ష




**రంగారెడ్డి జిల్లా/ఇబ్రహీంపట్నం, ఏప్రిల్3(వాయిస్ టుడే):** బుధవారం రంగారెడ్డి జిల్లాలోని రాజేందర్ నగర్ ఈవీఎం గోడౌన్స్ నందు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ఈవీఎంలు, వీవీప్యాట్ల మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. రంగారెడ్డి జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలకు కేటాయించాల్సి ఉన్న కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ గురించి కలెక్టర్ శశాంక రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరిస్తూ, ప్రక్రియ మొత్తాన్ని స్క్రీన్ పై పారదర్శకంగా చూపించారు. ఈ ర్యాండమైజేషన్ జాబితా ఆధారంగానే జిల్లాలోని ఎల్బీనగర్, మహేశ్వరం, షాద్ నగర్, చేవేళ్ళ, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, రాజేందర్ నగర్ మరియు కల్వకుర్తి శాసన సభ నియోజకవర్గాలకు కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్లు కేటాయించడం జరుగుతుందని, ఆయా సెగ్మెంట్లలో స్ట్రాంగ్ రూమ్ లలో కట్టుదిట్టమైన భద్రతా నడుమ వాటిని భద్రపరుస్తామని కలెక్టర్ తెలిపారు. ఎల్బీనగర్ 713 బీ.యూ, సీ.యూలు, 799 వివి.ప్యాట్లు, మహేశ్వరం 671 బీ.యూ, సీ.యూలు, 751 వివి.ప్యాట్లు, రాజేందర్ నగర్ 678 బీ.యూ, సీ.యూలు, 760 వివి.ప్యాట్లు, శేరిలింగంపల్లి 791 బీ.యూ, సీ.యూలు, 886 వివి.ప్యాట్లు చేవేళ్ళ 372 బీ.యూ, సీ. యూలు, 417 వివి.ప్యాట్లు , షాద్ నగర్ 328 బీ.యూ, సీ. యూలు, 379 వివి.ప్యాట్లు, కల్వకుర్తి 338 బీ.యూ, సీ. యూలు, 379 వివి.ప్యాట్లు మరియు ఇబ్రహీంపట్నం 428 బీ.యూ, సీ.యూలు, 480 వివి.ప్యాట్లు ర్యాండమైజేషన్ జాబి తా ప్రకారంగా కేటాయించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండ పాటిస్తూ, పూర్తి పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ ప్రక్రియను చేపడుతున్నామని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ కార్యాలయంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి

**కూకట్ పల్లిబీఏప్రిల్ 3(వాయిస్ టుడే):** కూకట్ పల్లి ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతిని పురస్కరించుకుని కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ 5 వ ఫేస్ జనసేన పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మా రెడ్డి ప్రేమ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 3 న, రాతా యోధుడు రాజు యుద్ధ భూమిలో శైర్య సాహసాలకు గుర్తుగా జరుపుకుంటారన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ నైపుణ్యం కలిగిన నాయకుడు మరియు వీర యోధుడని, అతను గెరిల్లా యుద్ధంలో నిపుణుడు మరియు రహస్య సైనిక కార్యకలాపాలను ప్లాన్ చేశాడని, అతని రహస్య యుద్ధం కారణంగా అతన్ని తరచుగా పర్వత ఎలుకని పిలుస్తారన్నారు. శివాజీ మహారాజ్‌కి రామాయణం మరియు మహాభారతం గురించి చాలా తెలుసునని, ఆసక్తిగల పాఠకుడు, అతను ఎటువంటి అధికారిక పాఠశాల విద్యకు హాజరు కాలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, కలిగినేడి ప్రసాద్, షణ్ముఖ, పసుపులేటి ప్రసాద్, అన్నపరెడ్డి వెంకటస్వామి, పులగం సుబ్బు, రామరాజు, దామోదర్, మధుసూదన్ రెడ్డి, ఎర్ర రఘు, నాగబాబు, దుర్గా ప్రసాద్, సురేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ముస్లింలకు అత్యంత పవిత్రమైనది రంజాన్ మాసం: కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 3(వాయిస్ టుడే):** ముస్లిం సోదరులు అత్యంత కఠిన నియమ నిబంధనలతో రంజాన్ జరుపుకోవడం అభినందనీయమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. వాజిద్ భాష ఆధ్వర్యంలో అల్లాపూర్ ఎస్డీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డితో కలిసి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజంయ్యారు. పవిత్ర మాసమైన రంజాన్ సందర్భంగా ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు పండ్లు ఐందజేసి ఉపవాస దీక్షను విరమింప చేశారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ అంటేనే త్యాగానికి ప్రతీకని నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షతో ప్రత్యేక సామూహిక ప్రార్ధనలు చేయడం రంజాన్ మాసం గొప్పదనమన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అద్యక్షులు తూము వేణు, శేరి సతీష్ రెడ్డి, రేష్మ, మరియు స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.


## మెట్టు కుమార్ యాదవ్ నివాసంలో ఇఫ్తార్ విందు



**వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు:** రంజాన్ పవిత్ర మాస సందర్భంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని మసీదు, మదర్సా లలో ఇమామ్, మోజాం, సదార్‌లుగా పనిచేసే వారికి కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఈ రోజు తన నివాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి అనంతరం ఇమామ్, మోజం, సదార్‌కు వారి కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ కానుకగా నూతన వస్త్రాలను బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తన, పర బేధం లేకుండా అన్ని మతాల వారిని సొంత అన్నదమ్ముల్లా భావిస్తూ, వారి, వారి ప్రధాన పండుగలకు తగిన విధంగా సత్కరించడం జరుగుతుందని తెలియజేశారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా ప్రతినిత్యం నమాజ్ నిర్వహిస్తూ, కటిక ఉపవాసం చేస్తూ జరుపుకునే పవిత్ర మాసం సందర్భంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని మసీదు మరియు మదర్సాలలో పనిచేసే ఇమామ్, మోజం, సదార్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి, రంజాన్ తోఫాగా నూతన వస్త్రాలు బహూకరించడం జరిగిందని కార్పొరేటర్ తెలియజేశారు. గత 4 సంవత్సరాలుగా రంజాన్ పండుగకు ముందు ఆనవాయితీగా పండుగ కానుకను బహుకరించడం జరుగుతుందని తెలిపారు.

# ప్రతి ఫ్రేమ్‌కి లైటింగ్ ఆత్మ: జగదీష్ బొమ్మిశెట్టి





**సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం వాయిస్ టుడే:** సినిమాటోగ్రఫీలో లైటింగ్ కీలక భూమిక పోషిస్తుందని, మానసిక స్థితి, భావోద్వేగాలను ప్రభావితం చేయగలదని, ప్రతి ఫ్రేమ్కు లెట్టింగ్ ఆర్మగా పనిచేస్తుందని, కథను చెప్పడంలో సహకరిస్తుందని ప్రముఖ ఫోటోగ్రఫీ డైరెక్టర్ (డీవోపీ), సర్చువల్ సినిమాటోగ్రాఫర్ జగదీష్ బొమ్మిశెట్టి అన్నారు. ఆవుచర్ సహకారంతో, గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సెన్సెస్ (జీఎహెచ్ఎస్) లోని మీడియా స్టడీస్, విజువల్ కమ్యూనికేషన్స్, విభాగం ఆధ్వర్యంలో 'సినిమాటిక్ లైట్టింగ్' పై బుధవారం ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. అందులో ముఖ్య వక్తగా పాల్గొన్న జగదీష్ చలనచిత్ర నిర్మాణంలో లెట్టింగ్లోని చిక్కులను విద్యార్థులకు వివరించి చెప్పారు. ఇందులో పాల్గొన్న వారి నెపుణ్యాలను మెరుగుపరచడంతో సాటు సినిమా ప్రయోజనాల కోసం బెట్టింగ్ డిజెన్లోని సూక్ష్మ నెపుణ్యాలను ప్రదర్శించి చూపాడు. వాస్తవిక ఉదాహరణం ద్వారా, ప్రయోగాత్మక కార్యకలాపాల ద్వారా విద్యార్థులు తమ ఫిల్మ్ ప్రాజెక్టుల కోసం లెట్టింగ్ ఎలా వినియోగించాలో తెలుసుకున్నారు.. ఈ వర్క్షాప్, లెట్టింగ్ వర్క్ వివిధ అంశాలను సృజించడంతో పాటు ఇంటెలిజెంట్ బెట్టింగ్ పద్ధతులు, కలర్ గ్రేడింగ్ వంటిని వివరించారు. దృశ్యమానంగా ఆకర్షణీయమైన కథనాలను రూపొందించడంలో సమగ్ర నూర్గదర్శనాన్ని అందించారు. తొలుత, జీఎస్ఏహెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్ జోస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యశాలను: ప్రారంభించారు. జగదీష్ తో పాటు ఆపుచర్ ప్రాంతీయ సేల్స్ మేనేజర్ శెను ముధులను ఆయన సత్కరించారు. ఈ వర్క్షాస్ను అసిస్టెంట్ ప్రొఫెసర్ బి. సుజీవన్కుమార్ సమన్వయం చేశారు. నందిని సంప్రదాయ నృత్యం అందరినీ ఆకట్టుకుంది..

# మాకు ప్రాణ అని ఉంది రక్షించండి

## మాకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయి

## ముఖ్యమంత్రి మీరే మాకు న్యాయం చేయండి'

**జూబ్లీహిల్స్ ఏప్రిల్ 3 (వాయిస్ టుడే):** ఎల్లారెడ్డి గూడ లో ఉన్న ఆగ్రా స్విల్ షాప్ లోని మళ్లీ తెర పైకి వచ్చిన ఆగ్రా స్వీట్ పంచాయతీ... మా దుకాణంలోకి మేము వెళ్తే మా పైనే కేసులా? ఇదెక్కడి న్యాయం? కబ్జాదారుడికే పోలీసులు వత్తాసు పలుకుతూ.. మాకు తీరని అన్యాయం చేస్తున్నారు' అని ముఖ్య మంత్రి రేవంత్రెడ్డి స్పందించి న్యాయం చేయాలని ఆగ్రా స్వీట్స్ యజమాని కుమార్తె అనామిక ఘోష్ కోరారు. ఎల్లారెడ్డిగూడ ఆగ్రా స్వీట్స్ బయట ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఇంత అన్యాయం ఎక్కడా చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆగ్రా స్వీట్స్ షాప్ లైసెన్స్ తమ పేరుతో ఉందని, ఇంట్లోని డాక్యుమెంట్లు, డబ్బు, బంగారం, రూ. 2కోట్ల విలువైన డాక్యుమెంట్లను దినేష్ కచ్వా తీసుకెళ్లాడని, షాప్ను ఆదీనంలోకి తీసుకుని తమపైనే కేసులు పెడుతున్నాడని, మధురానగర్ బోరబండ సనత్ నగర్ పోలీస్ స్టేషన్లో కేసులు కూడా నమోదు అయ్యాయి అతనిపై దాడి చేసినందుకు పోలీసులు తమను పట్టించుకోవడంలేదని ఆమె వాపోయారు. దినేష్ కచ్వాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు.



# తాగునీటి సరఫరాకు మెరుగు పరచి ప్రజల దాహార్తిని తీర్చేందుకు చర్యలు


## ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి : ఏప్రిల్ 3(వాయిస్ టుడే):** వేసవిని దృష్టిలో ఉంచుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మంచి నీటి ఎద్దడి లేకుండా చూడలని, మంచి నీటి సరఫరా వ్యవస్థలో అంతరాయం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించడమే ధ్యేయంగా జలమండలి అధికారులు పని చేయాలని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎండా కారాన్ని దృష్టిలో పెట్టుకుని మంచి నీటి ఎద్దడి లేకుండా ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ప్రజలకు మెరుగైన మంచి నీటి సరఫరా అందించాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, మంచి నీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించడమే ధ్యేయంగా పనిచేయాలని ఎమ్మెల్యే గాంధీ జలమండలి అధికారులకు తెలిపారు. కాగా కొన్ని కాలనీ లలో తక్కువ ప్రెజర్ తో నీరు వస్తుదని, కొన్ని చోట్ల 4 రోజులు గడిచినా తాగు నీరు వదలడం లేదని, మరికొొమన్ని కాలనీలలో సరిపడా మంచి నీరు రావడం లేదని, కాలనీల వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. మంచి నీటి సరఫరాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులను స్వీకరించి వెంటనే పరిష్కారమ య్యేలా తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు.

# మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యంత మెజార్టీతో గెలిపించుకుందాం

## కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్, ఏప్రిల్ 3(వాయిస్ టుడే):** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బాలానగర్ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో విస్తృత స్థాయి సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరియు మల్కాజ్గిరి టీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థిగా రాగిడి లక్ష్మ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాతులాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అందరం కలిసి కట్టుగా పనిచేసి బాలానగర్ డివిజన్ నుండి అత్యధిక మెజారిటీ అందించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు బహుమతిగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ బాలానగర్ డివిజన్ అధ్యక్షులు దర్శనం శాకయ్య, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాజా, సభా అధ్యక్షులు మందడి సుధాకర్ రెడ్డి తో పాటు టీఆర్ఎస్ పార్టీ అనుబంధ కమిటీల నాయకులు, సభ్యులు, మహిళా విభాగం నాయకురాళ్లు, కాలనీ మరియు బస్తీల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ నాయకుడి జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఏప్రిల్ 03):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్మకారుడు కిషోర్ చారి జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే వివేకానంద, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అనంతరం బిఆర్ఎస్ నాయకులు కాలనీ అసోసియేషన్ సభ్యులు కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కరించారు. కిషోర్ చారి మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించినందుకు పేరుపేరునా ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేసారు. అనంతరం కిషోర్ చారి మాట్లాడుతూ ఎమ్మెల్యే వివేకానంద్, ఎంపీ అభ్యర్థి లక్ష్మన్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 3 ఏప్రిల్ 2024



# ఘనంగా వాయిస్ టుడే మొదటి వార్షికోత్సవ వేడుకలు





*అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది, నేడు మిలియన్ పాఠకులు అక్కున చేర్చుకున్నారు. ఆదినుంచి ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ, అన్ని పార్టీల వార్తలకు సమ ప్రాధాన్యం ఇస్తూ, నిజాయితీ విశ్లేషణలతో అందరి మన్ననలు పొంది, నేడు ప్రధాన పత్రికలకు పోటీగా నిలబడింది. వాయిస్ టుడే న్యూస్ దిన పత్రిక మొదటి వార్షికత్సవం వేడుకలు మియాపూర్ లో నిర్వహించారు . ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్‌లు యోగేశ్వర్ రావు , అమరయ్య , బిల్డర్ పెరుక రమేష్ పటేల్ వాయిస్ టుడే జర్నలిస్ట్‌లు, గంట శృతి , దాడే వెంకట్, భుస అభిషేక్ పటేల్ మరియు జర్నలిస్ట్‌లు ఎడ్ల రంజిత్ పటేల్ , గంట విజయ్ అలాగే పటేల్ యూత్ ఫోర్స్ సభ్యులు రాజేందర్, అఖిల్ , సాయి చరన్ , ప్రశాంత్ , ప్రణవ్ , క్రాంతి , ప్రదీప్ , డైరెక్టర్ సూర్య తేజ తదితరులు పాల్గొన్నారు. - వాయిస్ టుడే, హైదరాబాద్*

## ఓయూలో ఘనంగా అంతర్ కళాశాల సాంస్కృతిక పోటీలు






**సికింద్రాబాద్, ఏప్రిల్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి):** ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిధిలోని తాగూర్ ఆడిటోరియంలో బుధవారం రోజు ఘనంగా అంతర్ కళాశాల సాంస్కృతిక పోటీలు ప్రారంభమయ్యాయి. విద్యార్థి, విద్యార్థినులు సరికొత్త నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ కళాశాలల మధ్య రెండు రోజులు జరిగే ఈ పోటీలను ఓయూ విద్యార్థి వ్యవహారాల డీన్ కార్యాలయం నిర్వహిస్తోంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓయూ ఉపకులపతి ప్రొఫెసర్ దండెబోయిన రవిందర్ యాదవ్ హాజరై మాట్లాడుతూ.... సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని పెంపొందించటంతో పాటు సోదర భావాన్ని అందిస్తాయని అన్నారు. విద్యార్థుల అంతర్గత సామర్థ్యం, ప్రతిభతో ఆయా రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. విభిన్న సాంస్కృతిక, నృత్య విన్యాసాల ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను చాటారని వెల్లడించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శలు అలరించాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తాయని వ్యాఖ్యానించారు. ఇందులో పాల్గొంటున్న విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఓఎస్టీ ప్రొఫెసర్ బి. రెడ్యానాయక్ మాట్లాడుతూ.... విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే ఆవశ్యకతను వివరించారు. ఈ పోటీలలో శాస్త్రీయ నృత్యంతో పాటు జానపద, గిరిజన, దేశభక్తి, పాశ్చాత్య నృత్య ప్రదర్శనలను విద్యార్థులు ప్రదర్శించారు. ఆన్-ది-స్పాట్ పెయింటింగ్, మోనో యాక్టింగ్, ఎలోక్యూషన్తో సహా వివిధ రకాల కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పరిధిలోని 167 కళాశాలల నుంచి దాదాపు 1150 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమానికి ఓయూ విద్యార్థి వ్యవహారాల డీన్, సాంస్కృతిక కమిటీ ఛైర్మన్ ప్రొఫెసర్ రాజెంద్ర నాయక్, ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్, యువజన సంక్షేమ అధికారులు ప్రొఫెసర్ ఎం. మాధవి, ప్రొఫెసర్ కె. కృష్ణ చైతన్య పాల్గొన్నారు.

## రియాక్టర్ పేలుడు ఘటన బాధాకరం..

**మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం..**
**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తాం..**
**మంత్రి కొండా సురేఖ...**
**ప్రమాద ఘటన పై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన నీలం మధు..**



**సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం వాయిస్ టుడే:** ఎస్‌బీకెమికల్స్ పరిశ్రమలో రియాక్టర్ పేలి కార్మికులు మృతి చెందిన ఘటన బాధాకరమని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. చందపూర్ ఎస్బి కెమికల్స్ లో ప్రమాద ఘటన తెలుసుకున్న వెంటనే మంత్రి కొండా సురేఖ, మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుతో కలిసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఘటన స్థలానికి చేరుకుని ప్రమాద ఘటనను అడిగి తెలుసుకున్నారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 50 మందికి పైగా కార్మికులు డ్యూటీలో ఉండగా రియాక్టర్ పేలుడుకు కంపెనీ డైరెక్టర్ రవివర్మతో సహా ఆరుగురు మృత్యువాత పడ్డట్లు వివరించారు. ఈ ప్రమాదంలో 20 మందికి పైగా గాయాలు ఇవ్వగా అందులో పది మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండలం చందాపూర్‌లో ఎస్బి కెమికల్స్ ను జరిగిన రియాక్టర్ పేలుడు ఘటన బాధాకరమన్నారు. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ కుటుంబాలను ఆదుకుని ప్రభుత్వం తరపున అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రమాద ఘటనలో క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఈ ప్రమాదం పై మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంత్రి వెంట tsiic చైర్మన్, సంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి ,నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ , అత్‌బఝ జిల్లా అధ్యక్షులు నరసింహ రెడ్డి, హత్నూర మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ తో పాటు పలువురు ఉన్నారు.

## పార్లమెంట్‌లో తెలంగాణ ప్రజల గొంతుక వినిపించాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలి: ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

**కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఏప్రిల్ 03):** మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా బుధవారం చింతల్లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన 127 - రంగారెడ్డి నగర్ డివిజన్ నాయకులు, కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, డివిజన్ కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజ్గిరి లోని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తోడుగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీ ఉన్నట్లయితే రెట్టింపు వేగంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. జాతీయ పార్టీలు వారి ప్రయోజనాల కోసం పనిచేస్తాయి తప్పా తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం పనిచేయవు. మన గొంతు వినిపించే నాయకుడు పార్లమెంట్లో ఉంటే మనకు వచ్చే నిధులను కొట్లాడి సాధించుకోవచ్చు అంతేకానీ జాతీయ పార్టీల అభ్యర్థులు ఉంటే వారు నాయకత్వం మాటలకు తల ఊపడం తప్పా చేసేది ఏమీ ఉండదు. ఇక పార్లమెంట్



ఎన్నికల విషయానికి వస్తే ఎన్నికల ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్లమెంట్లో బిఆర్ఎస్ ఎంపీ ఉంటే జరిగే అభివృద్ధిని, జాతీయ పార్టీల ఎంపీలు ఉంటే జరిగే అనర్థాలను ప్రజలకు వివరించి బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలన్నారు. 420 దొంగ హామీలతో వారంటీ లేని గ్యారంటీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అనుభవలేమితో ప్రజలందరూ అవస్థలు పడుతున్నారు. అనంతరం ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్‌లో చెల్లని రూపాయి మల్కాజిగిరిలో ఎలా చెల్లుతుంది. రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌గా పనిచేసిన సునీత మహేందర్‌రెడ్డికి అసలు మల్కాజ్గిరి, మల్కాజిగిరి సమస్యలపై అవగాహన ఏమి ఉందన్నారు. ఎన్నికల్లో మల్కాజ్గిరి ఎంపీగా గెలిచిన రేవంత్ రెడ్డి ఏనాడైనా కుత్బుల్లాపూర్ కి వచ్చాడా...? ప్రజా సమస్యలు ఎప్పుడైనా తెలుసుకున్నారా..? రాజకీయాల కోసం ఎన్నికలప్పుడు ప్రజల్లో తిరిగే నాయకులను కాకుండా ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో నిత్యం ప్రజల్లో ఉంటూ కుత్బుల్లాపూర్‌ను ఎంతో అభివృద్ధి చేసిన ఫుల్లీ లోడెడ్ ఎమ్మెల్యే కేపీ. వివేకానందతో కలిసి పనిచేసేందుకు బిఆర్ఎస్ అభ్యర్థి అయిన నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాయ మాటలతో బురడీ కొట్టించే మహిళలున్నారు.. ప్రయాణికులూ జాగ్రత్త



**సికింద్రాబాద్, ఏప్రిల్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి):** హైదరాబాద్ మహానగరంలో రోజురోజుకు పెరుగి పోతున్న జన సందోహం దానికి తగ్గట్టుగానే మహానగరంలో మాయ గాళ్లు, కేటుగాళ్లు, చోరులు, రోజు రోజుకు పెరిగిపోతున్నారు, ఆదమరిచారో అంతే సంగతులు, మహిళ కదా (మహిళలు అందరూ కాదు) అని జాలి తలచారో మీ పని అయిపోయి నట్టే, ముఖ్యంగా బస్సుల్లో రైలులో ప్రయాణించే ప్రయాణి కులు బస్సు స్టాండ్ లో బస్సుల గూర్చి ఎదురు చూసేవాళ్ళు మరీ జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వం, పోలీసులు ఎన్నో రకాలుగా భద్రతా చర్యలు ఏర్పాటు చేసినా ప్రయాణికులు, జనం జాగ్రత్తగా ఉండనంత వరకు మోసాలు పెరిగిపోతూనే ఉంటాయి. పక్కనే వచ్చి నిల్చుని ఏమీ తెలియనట్టుగా అమాయకులుగా ఏ బస్సు ఎక్కడ వెళు ్తుంది అని అడగడం లేదా మీరు ఎక్కడికి వెళ్లాలి అని అడగడం లేదా అడ్రస్ అడగడం చేస్తూ, మాటలు కలుపుతూ ఎక్కువగా మాట్లాడుతూ వారితో పాటుగానే బస్సు ఎక్కి, అతనితోనే దిగిపోవడం, జన సందోహం తక్కువగా ఉన్న దగ్గర అదును చూసి బెదిరించడం, డబ్బులు లాగడం చేస్తుంటారు, అంతే కాదండోయ్ ఇళ్లలోకి వచ్చి వాకబు చేసి మరీ బెదిరిస్తారు తస్మాత్ జాగ్రత్త.

**ఇలాంటి సంఘటనే**

సికింద్రాబాద్, చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మార్చ్ నెల 2 రెండవ తేదీన శ్రీనివాస నగర్ పార్సిగుట్ట నివాసి అయిన కృష్ణన్ దక్షిణామూర్తి వయసు 61 సం. ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం, విధులు ముగించుకుని ఇంటికి వెల్లు సమయంలో సికింద్రాబాద్ రతిఫల్ బస్టాండ్ లో బస్సు గురించి వేచి ఉండగా ఒక తెలియని మహిళ వచ్చి తుకారం గేట్ వెళ్లాలంటే ఏ నెంబర్ బస్సుని పట్టుకోవాలి అని విచారిస్తూ.. పక్కన నిలబడి తన వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం మొదలుపెట్టింది ఇంతలోనే ప్రయాణికుడు కృష్ణన్ దక్షిణామూర్తి వెళ్లాల్సిన బస్సు రాగానే తను బస్సు ఎక్కే ముందు, మహిళ అతని చేయి పట్టుకుని 5000 రూపా యలు డిమాండ్ చేసింది ప్రయాణికుడు ఆమని పట్టించు కోకుండా బస్సు ఎక్కాడు, కానీ ఆమె అతనినీ గమనిస్తూ అదే బస్సులో ప్రయాణం చేసి ప్రయాణికుడు గమ్య స్థానం లో దిగగానే అతనితో పాటు దిగేసి ప్రయాణికుని దుర్భాష లాడడం ప్రారంభించి, నిన్ను చంపేస్తా ముసలోడా, నిన్ను వదిలిపెట్టను, నాకు పోలీసు వాళ్ళందరూ తెలుసు, నిన్ను ఆరు నెలలు జైల్లో పెట్టిస్తా, అని బెదిరించడం ప్రారం భించింది. ప్రయాణికుడు కృష్ణన్ దక్షిణామూర్తి ఆమెను ఎలాగైనా వదిలించుకోవాలని 5000 రూపాయలు ఇచ్చి వదిలించుకుందామని నిర్ణయించుకుని ఏటీఎం వద్దకు వెళ్లి 10000 రూపాయలు (మిగతా 5000 అతని కుటుంబ అవ సరాల నిమిత్తం అని) ఏటీఎం నుండి డ్రా చేసి బయటకు రాగానే అతని వద్ద నుండి 10000 రూపాయలు లాగేసు కున్న కిలాడీ లేడీ రేపటి నుండి నువ్వు ఎవరో నేనెవరో అని వెళ్ళిపోయింది. ఇంతటితో కథ ముగిసింది అనుకున్న కృష్ణన్ కి తిరిగి మర్నాడు బుధవారం రోజు ఆ మహిళ సాయంత్రం పూట కృష్ణని ఇంటికి వెళ్లి విచారిస్తున్న సమయంలో అతని భార్య తన గురించి వివరించగా అతనితోపాటు తన కంపెనీలో పని చేశారని భార్యతో తప్పుగా చెప్పి మూడు నెలలుగా జీతం ఫారం అందడం లేదు అని దానికోసం డిమాండ్ చేసింది, అతనీ కూతురు విద్యాలక్ష్మి మరియు దిగువన ఉన్న కిరాణా దుకాణానికి వెళ్ళినప్పుడు అక్కడ ఆ కిలాడీ లేడీ ఆమె కోర్టు సిబ్బంది గా పరిచయం చేసుకోవడం ద్వారా కృష్ణన్ దక్షిణామూర్తి గురించి ఆరా తీసింది, అంతటితో ఆగకుండా మార్చి 12 వ తారీకు న రాత్రి 8:30 గంటల సమయంలో కిలాడీ లేడీ మరికొంతమంది తో కలిసి వారి ఇంటి ముందు బీభత్సం సృష్టించింది, తిరిగి మార్చి 16న రాత్రి 9:30 గంటల సమయంలో ఫోన్ ద్వారా ఐజి ఆఫీస్ కూకట్పల్లి నుండి కాల్ చేస్తున్నామని బెదిరింపులకు పాల్పడ్డారు. ఐదు నిమిషాల తర్వాత కుషన్ దక్షిణామూర్తి తనకి ఫోన్ కాల్ వచ్చిన నెంబర్ కి తిరిగి కాల్ చేయగా ఆ నంబర్ ఐ జి ఆఫీస్ కాదని ఎవరో తెలియని మహిళ చేసిందని తెలుసుకొని ఫోన్ నెంబర్ ఆధారంగా వాకబ్ చేసి ఆమె పేరు మొబైల్ నెంబరు పట్టుకొని చిలకలగూడ పోలీసులు ఆశ్రయించగా పోలీసులు ఫోన్ నెంబర్ల ఆధారంగా కిలాడి లేడని పట్టుకొని కేసు నమోదు చేశారు.

# వేసవిలో త్రాగు నీరుకు ఇబ్బందులు లేకుండా చూడాలి

సాగు నీరందక రైతుల పంటలు ఎండిపోతున్నా
ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు
రైతుల ఉసురు తీసిన బీజేపీని రానున్న
ఎన్నికల్లో ఓడించడానికి ప్రజలు సిద్ధం కావాలి
బండి సంజయ్ దీక్ష రైతుల కోసమా?
పార్లమెంటు ఎన్నికల్లో ఓట్ల కోసమా?
సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి




**కరీంనగర్ వాయిస్ టుడే (03ఏప్రిల్).:** వేసవికాలం తీవ్రతరం అవుతున్న తరుణంలో ప్రజలకు త్రాగునీరుకు ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉన్నదని,సాగు నీరందక రైతుల పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ లోని సీపీఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వెంకటస్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాల మూలంగా రాష్ట్రంలో దొరల పాలనను అంతమొందించడం కోసం, కేసీఆర్ నియంతృత్వ పరిపా లనపై ప్రజలంతా విసిగి వేసారిపోయి గత్యంతరం లేక కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారని గత సంవత్సరం డిసెంబర్ 7న అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన పట్ల, ప్రజా సమస్యల పట్ల పూర్తిస్థాయిలో దృష్టి సారించకుండా, నాలుగు నెలలు గడిచినా అధికార యం త్రాంగంపై నియంత్రణ లేదని,ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కేవలం మితిమీరిన ప్రజాస్వామ్యం కాంగ్రెస్ పార్టీలో ఉందనే భావంతో మంత్రివర్గంలోని మంత్రులంతా ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా మాట్లాడుతున్నారని, వేసవికాలం ప్రారంభమై ఎండలు తీవ్రతరం అవుతున్నా ఒక ప్రణాళిక లేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని,ఇప్పటికే గ్రామాల్లో త్రాగునీరుకు ఇబ్బందులు తలెత్తుతున్నా యని, యాసంగి పంటలు వేసిన రైతులు సాగునీరందక కాలువల్లో నీరు నిలుపుదల చేయడంతో పంటలు ఎండిపోతున్నాయని, రైతుల బాధలను పట్టించుకోకపోవడం సరైంది కాదని అన్నారు. ఎగువ ప్రాంతంలో ఉన్న ప్రాజెక్టుల నుండి దిగువలో ఉన్న మిడ్ మానేరు, ఎల్ఎండి, ఇతర ప్రాజెక్టులకు నీళ్లు తెప్పించి రైతులను ఆదుకోవాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం,మేడిగడ్డ,సుందిళ్ల ప్రాజెక్టులలో అనేక అవకతవకలు జరిగాయని, కొన్ని పిల్లర్లు కుంగిపోయాయని ఆ ప్రభుత్వ వైఫల్యాలపై విచారణ జరిపిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెప్పుతుందని ఆచరణలో చేసి చూపించాలని, లక్షల కోట్ల అవినీతి జరిగిందని పదేపదే చెబుతున్న కాంగ్రెస్ పాలకులు అవినీతికి పాల్పడ్డ అధికారులను గాని గత పాలకులను గాని ఏమాత్రం వదిలిపెట్టకుండా చర్యలు చేపట్టి వారి వద్ద నుండి ఆ సొమ్మును రికవరీ చేసి ప్రభుత్వ ఖజానాలో జమ చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధులు, శాసనసభ్యులు,పార్లమెంట్ సభ్యులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి నిస్సిగ్గుగా వెళ్లి వాళ్ళ పబ్బం గడుపుకుంటున్నారని ప్రజలంతా అధికార మార్పు కోరుతున్నప్పటికీ అలాకాకుండా పాలకులు మాత్రం వారే ఉంటున్నారని రాజకీయాల్లో ఇది మంచిది కాదని అన్నారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనేక రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతుల ఉసురు పోసుకుందని, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ రైతు దీక్ష చేస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని సంజయ్ రైతు దీక్ష రైతుల కోసమా? లేక రానున్న ఎన్నికల్లో ఓట్ల కోసమా? అనే అనుమానం కలుగుతుందని, కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధి కోసం ,రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్ని కోట్ల నిధులు తీసుకొచ్చావో చెప్పాలని, ప్రజల కోసం పనిచేయకుండా కేవలం మతం పేరు రాజకీయం చేస్తూ జైశ్రీరామ్ అని యువకులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటున్నవాని ఆరోపిస్తూ, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడించడానికి ప్రజలంతా సంసిద్ధం కావాలని వెంకటస్వామి పిలుపునిచ్చారు. గత యూపీఏ ప్రభుత్వం హయాంలో కమ్యూనిస్టులంతా పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న కార్మికులకు గత ఆరు వారాలుగా వేతనాలు ఇవ్వకుండా కాలయాపన చేయడం సరైంది కాదని, కూలీ చేసుకుంటేనే పొట్టగడచే కుటుంబాలకు కూలీఇవ్వకపోతే ఏ విధంగా బ్రతుకుతారో పాలకులు ఒక్కసారి ఆలోచించాలని, వేసవి కాలం ప్రారంభమై ఎండలు మండుతున్న తరుణంలో ఉపాధి కూలీలకు సరిపడా పనిముట్లు, టెంట్లు, త్రాగడానికి నీరు, మజ్జిగ ప్యాకెట్లు ఇతర సదుపాయాలన్నీ కల్పించాలని వెంకటస్వామి డిమాండ్ చేసారు.రానున్న పార్లమెంటు ఎన్నికల్లో సీపీఐ శ్రేణులను సిద్ధం చేసేందుకు ఈనెల 6న కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఏడు శాసనసభ నియోజకవర్గాల సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుల,ప్రజా సంఘాల ముఖ్య నాయకుల సమావేశం కరీంనగర్లో జరగనుందని ఈ సమావేశానికి సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి హాజరవుతున్నారని వెంకటస్వామి తెలిపారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్,కసిరెడ్డి సురేందర్ రెడ్డి,ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్,పైడిపెల్లి రాజు, బ్రాహ్మణపల్లి యుగేందర్, బోనగిరి మహేందర్,మచ్చ రమేష్, రామరపు వెంకటేష్,సీపీఐ నాయకులు న్యాలపట్ల రాజు, చెంచల మురళి,కేషబోయిన రాము,కనకం నరేష్ తదితరులు పాల్గొన్నారు..

# మోసపూరితమైన హామీలతో రైతులకు అన్యాయం చేసారు

**బండిని విమర్శించే హక్కు పొన్నం కు లేదు**

**బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ**



**కరీంనగర్ ఏప్రిల్ 03(వాయిస్ టుడే):** మోసపూరితమైన హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేసిందని కరీంనగర్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ఆరోపించారు.రైతాంగానికి ఎదురవుతున్న కష్ట,నష్టాల విషయంలో మద్దతుగా ఉండాలనే రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రమంలో బుధవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోగా 6 గ్యారంటీలు అమలుచేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని ప్రకటనలు చేస్తూనే రైతులకు బ్యాంకు లు నోటీసులు పంపించడం దారుణమని పేర్కొన్నారు. పెట్టుబడి సాయం పెంచి ఇస్తామని రేపూ మాపంటూ వాయిదాలు వేస్తుందని అన్నారు.వరి పంటకు 500 బోనస్ ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు.కౌలు రైతులకు ఇచ్చే పెట్టుబడి గురించి ఎందుకు మాట్లాడటం లేదని అడిగారు. రైతులకిచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ బండి సంజయ్ చేసిన దీక్ష తో పార్లమెంట్ పరిధిలోని రైతులు మద్దతుగా ఉన్నారని పేర్కొన్నారు.రాష్ట్ర మంత్రిగా ఉన్నటువంటి పొన్నం ప్రభాకర్ బండి సంజయ్ పై అనవసరమైన ఆరోపణలు చేస్తూ స్థాయిని తగ్గించుకుంటున్నాడని అన్నారు. కరీంనగర్ లో పోటీ చేసే దైర్యం లేక హుస్నాబాద్ వెళ్లి పోటీ చేసి స్థానిక కాంగ్రెస్ నాయకులకు అన్యాయం చేసాడని ఆరోపించారు. కరీంనగర్ అభివృద్ధిలో బండి సంజయ్ నిధుల విషయంలో కాంగ్రెస్ నాయకులకు, పొన్నం అనుచరులకు చర్చకు వచ్చే దమ్ముందా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రైతుల పక్షాన ప్రభుత్వం ఆలోచన చేసి వెంటనే వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి, మాజీ ఎంపీపి దొంగల రాములు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కరివేద మహిపాల్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, తిమ్మాపూర్, మానకొండూర్ మండలాల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాపాక ప్రవీణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, పబ్బ తిరుపతి, బామాండ్ల రాజు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.




# చలివేంద్రం ప్రారంభం..

**వాయిస్ టుడే (03ఏప్రిల్) కరీంనగర్:** కరీంనగర్ కలెక్టరేట్ ఆవరణలో టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ కు వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీ యమని పేర్కొన్నారు. గ్రామాల్లో స్వచ్ఛంద సంస్థలు, ఉద్యోగ సంఘాల నాయకులు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ చలివేంద్రంలో డీఎంహెచ్ఓ సుజాత సహకారంతో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో సుధాకర్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంఘం లక్ష్మణరావు రాగి శ్రీనివాస్, మహిళా జేఏసీ చైర్మన్ ఇరుమల శారద, సుమలత, టీఎన్జీవోస్ నాయకులు సర్దార్ హర్మీందర్ సింగ్, వెలిచాల సుమంత్ రావు, మారుపాక రాజేశ్, భరద్వాజ్, నేరెళ్ల కిషన్, పోలు కిషన్ సేవియా నాయక్, రమేష్ గౌడ్ శంకర్ యాదవ్, కొండయ్య, మన్మీత్ సింగ్, కాళిచరణ్, ప్రభాకర్ రెడ్డి కేశవరెడ్డి, లింగయ్య పలువురు ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు..

# వందరోజుల్లో 6 గ్యారంటీల ఆమాలు ఏమాయే

**రైతులు ఇబ్బంది పడుతున్న పట్టించుకోరా**

**జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ**



**వేములవాడ, ఏప్రిల్ 3 (వాయిస్ టుడే):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలతో సహా, ఇచ్చిన హామీలన్నీ ఇప్పటివరకు నెరవేర్చలేదని, రైతులు ఇబ్బంది పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ చేపట్టిన రైతు దీక్షకు మద్దతుగా మీడియా సమావేశం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు రెండు లక్షల రుణమాఫీ ,అకాల వర్షాల ద్వారా పంట నష్టపోయిన రైతులకు ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయం ,కౌలు రైతులకు పదిహేను వేల రూపాయల ఆర్థిక సహాయం పంట ధరలపై ఐదువందల రూపాయల బోనస్ వంటి హామీలను నెరవేర్చి రైతులను ఆదుకోవాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వంద రోజుల్లో రైతులకు ఎలాంటి హామీని నెరవేర్చక పోవడంతో తమ పార్టీ రైతులకు మద్దతుగా దీక్షలు చేపడుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారం పోయాక రైతులు గుర్తుకొచ్చారని, తమ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా రైతులకు అండగా ఉందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నుండి తమ అభ్యర్థి బండి సంజయ్ రెండు లక్షల మెజార్టీతో గెలుస్తానన్న ఆశాభవం వ్యక్తం చేశారు. సమావేశంలో బిజెపి జిల్ల ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు కోల కృష్ణ స్వామి జిల్ల ఉపాధ్యక్షులు గోపాడి సురేందర్ రావు,సిరికొండ శ్రీనివాస్ ,జిల్ల కార్యదర్శి బుర్ర శేఖర్ గౌడ్, మోహన్ రావు,మండల అధ్యక్షులు గొట్టె రామచంద్రం, పొంచెట్టి రాకేష్, మహాకాళీ శ్రీనివాస్ ,గంగరాజు, సురువు వెంకట్, జింక అనిల్, బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులకు పది నెలల మెస్ ఛార్జీలు వచ్చేలా ఉన్నత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలి...

**ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అలివేలి రాజు**




**సికింద్రాబాద్, మార్చ్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి):** రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఉస్మానియ యూనివర్సిటీలో విద్యార్థులకు మూడు సంవత్సరాల గా ప్రభుత్వం నుండి తగినంత మెస్ ఛార్జీలు రాక అవస్థలు పడుతున్నారనీ, మెస్ చార్జీల విషయంలో అధికార యంత్రాంగం చర్యలు తీసుకొని విద్యార్థుల పక్షాన నిలబడాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అలివేలు రాజు ఒక ప్రకటన విడుదల చేశారు. అకాడమిక్ ఇయర్ అక్టోబర్ లో ప్రారంభమైనందున అక్టోబర్ నుండి అకాడమిక్ ఇయర్ కొనసాగేంతవరకు మెస్ బకాయిలు విడుదల చేయాలని, లేదా ఫైనాన్షియల్ ఇయర్ జూన్ నుండి మార్చ్ వరకు అనుగుణంగా మెస్ ఛార్జీలు విడుదల చేసే విధంగా అధికారులు చర్యలు చెప్పటాలనీ, పలుమార్లు ఉస్మానియా యూనివర్సిటీ అధికారులను కోరిన వారు నిమ్మకు నీరెత్తనట్టు ప్రవర్తించడం సిగ్గుచేటనీ, ఈ విషయం పై ఏబీవీపీ పలుమార్లు ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టినా అధికార యంత్రంగానికి వినతి పత్రాలు సమర్పించినా చర్యలు తీసుకోకపోవడంతో, విశ్వవిద్యాలయ అధికారు లకు విద్యార్థుల మీద ఉన్న చిత్తశుద్ధి అర్థం అవుతుందనీ, ఎన్నో ఆశలతో పేద కుటుంబాల నుండి చదువుల పెద తల్లి అయినా ఉస్మానియా యూనివర్సిటీకి వస్తే విద్యార్థికి తగినంత మెస్ చార్జీలు రాక సతమతం అవుతున్నారనీ పలుమార్లు విద్యార్థులు కళాశాల సంబంధిత ప్రిన్సిపల్ను కలసి మోరబెట్టుకున్న పట్టించుకునే నాధుడు కరువయ్యరని, ఇప్పటికైనా విద్యార్థుల అకాడమీక్ సంవత్సరానికి అనుగుణంగా పది నెలల మెస్ చార్జీలు గవర్నమెంట్ నుండి 10 నెలల మెస్ ఛార్జీలు వచ్చే విధంగా అధికార యంత్రంగం చర్యలు తీసుకొని విద్యార్థుల పక్షాన నిలబడాలని లేనియెడల విద్యార్థులు, విద్యార్థుల సంక్షేమం గురించి అనేక ఉద్యమాలు చేపట్టి అధికార యంత్రాంగంకు తగిన బుద్ధి చెప్తామని ఏబీవీపీ సవాలు సవాల్ విసిరుతుందన్నారు.



## జర్నలిస్ట్ ప్రకాష్‌కు ఎమ్మెల్యే గంగుల పరామర్శ

**కరీంనగర్ ఏప్రిల్ 03(వాయిస్ టుడే):** నమస్తే తెలంగాణ బ్యూరో చీఫ్ కడపత్రి ప్రకాష్ తల్లి సావిత్రి ( 90 ) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. నేడు బుధవారం సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం. (చీర్లవంచ) నాయిని వానిపల్లి గ్రామంలో ఆయన కుటుంబాన్ని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, నగర అధ్యక్షులు చల్ల హరీష్ శంకర్ వైస్ ఎంపీపీ బుక్య తిరుపతి నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర పల్లిలో ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు...

### ఊరంతా బోనాలతో పండుగ వాతావరణం...



**సైదాపూర్ ఏప్రిల్ 03 (వాయిస్ టుడే):** సల్లంగా సూడో పోచమ్మ తల్లో అంటు కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెంకటేశ్వరపల్లేలో కులాలకు అతీతంగా పెద్ద ఎత్తున పోచమ్మ తల్లికి బుధవారం బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దల సమక్షంలో ప్రతి గడప నుండి మహిళలు బోనం ఎత్తుకోని డప్పు చప్పుళ్ల శివసత్తుల పునకాలు, బైండ్ల వారి ఆటల మధ్య పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకోని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పంటలు బాగ పండాలని, గొడ్డుగొద సల్లంగా ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటేశ్వర పల్లే పోచమ్మ బోనాల పండుగకు చూట్టు పక్కల గ్రామాలనుండి పెద్ద ఎత్తున బంధువులు తరలిరావటంతో గ్రామంలో పండుగ వాతవారణం నేలకోంది. మండుటెండను సైతం లేక్క చేయకుండా చిన్న పెద్ద తేడా లేకుండా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. శివసత్తుల పునాకాలు, బైండ్ల వారి ఆటలు చూపరులను ఎంతగానో అకట్టుకున్నాయి. ఎక్కడ లేని విధంగా కులాలకు అతీతంగా ప్రతి 3సంవత్సరాలకు ఒక్కసారి పోచమ్మకు బోనాల పండుగను ఘనంగా నిర్వహిస్తామని గ్రామ పెద్దలు తెలిపారు. భవిశ్యత్ లో గ్రామంలో జరిగే గ్రామ దేవతల పండగలను ఆందరం కలిసికట్టుగా ఐక్యతగా నిర్వహిస్తామని చెప్పారు. బోనాల పండుగ విజయవంతానికి కృషి చేసిన అందరికి గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

## కరాటే గ్రేడింగ్ పరీక్షల్లో వింధ్యావాలి విద్యార్థుల ప్రతిభ.



**కరీంనగర్ ఏప్రిల్ 03(వాయిస్ టుడే):** జే కే ఏ ఐ షోటోకాన్ కరాటే ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షల్లో జిల్లా కేంద్రంలోని మెహర్ నగర్ వింధ్యా వాలీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారు. జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఈ పోటీ పరీక్షల్లో పలు అంశాల్లో ప్రతిభ చాటిన పాఠశాల విద్యార్థులు ఎల్లో, గ్రీన్, బ్రౌన్, బ్లూ తదితర బెల్టుల తో పాటు ప్రశంసా పత్రాలను సాధించారు. రాష్ట్ర కరాటే చీఫ్ ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్ నిర్వహించిన ఈ పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు 15 మంది పాల్గొన్నారు. న్యాయవాది ఎం హేమలత, జెవికె స్టడీ సర్కిల్ డైరెక్టర్ జి ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా వీరు వివిధ బెల్టులను ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా ఈ విద్యార్థులను వింథ్యావాలి పాఠశాల చైర్మన్ రామవరం లక్ష్మీ ప్రకాష్ రావు ,వైస్ చైర్మన్ ఆర్.పృథ్వీరావు, ప్రిన్సిపాల్ జి.ప్రశాంత్, కరాటే మాస్టర్లు బి.ఐలయ్య, బి.రమేష్, ఎన్.రవితేజ, డి.భాను తేజలు అభినందించారు.

## రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ కలిసిన ఎంపీపీ వేణుగోపాల్

### రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి ఎంపీపీ



**వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 3:** రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా మండల సమస్యలను వివరించినట్లు ఆయన తెలిపారు ఆయన వెంట నాయకులు కొంకటి మధుకర్ ఉన్నారు

# బండి సంజయ్ నాటకాలు ఇక సాగవ్, ఐదేండ్లలో ఒక్క వాగ్దానమైనా నెరవేర్చలేదు

- రైతులు ధర్నా చేస్తే రబ్బర్ బుల్లెట్లతో దాడి చేసి గాయపరిచిన చరిత్ర బిజెపిది
- ఆరు గ్యారంటీల పై అనుమానం అవసరం లేదు,
- నియోజక వర్గానికి ఒక్క రూపాయి నిధులు తేలేదు ఆరు గ్యారంటీలకు తెస్తావా..
- కన్న తల్లికి అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేపిస్తా అన్నట్టుంది
- బిఆర్ఎస్ నాయకులు రైతుల వద్దకు వెళ్లి క్షమాపణ చెప్పాలి
- సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ధ్వజం



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 03( వాయిస్ టుడే):** ఎన్నోసార్లు రైతులపై రబ్బరు బుల్లెట్లతో దాడి చేసి గాయపరిచిన చరిత్ర భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానిది అని ఎంపి బండి సంజయ్ కుమార్ దొంగ దీక్ష చేసినంత మాత్రాన ప్రజలెవరూ నమ్మరని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పార్లమెంట్ ఎన్నికలలో బండి సంజయ్ కుమార్ ఇచ్చిన ఏ హామీ నెరవేర్చకపోగా స్మార్ట్ సిటీ పనులలో జరిగిన అవినీతి పై ఏఒక్క రోజు మాట్లాడలేదని నరేందర్ రెడ్డి అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు నిధులు సరిపోకుంటే కేంద్రం నుంచి తీసుకొస్తానని సంజయ్ కుమార్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కన్న తల్లికి అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చెపిస్తానని అన్నట్టు అతను ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంటుకు అయిదేళ్లలో ఒక్క రూపాయి నిధులు తీసుకరాని వ్యక్తి ఆరు గ్యారంటీలకు తెస్తాడా అని ఎద్దేవా చేశారు. వంద రోజులలో ఆరు గ్యారంటీలలో నాలుగు గ్యారంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని నరేందర్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ నాయకులు రైతులపై మొసలి కన్నీరు కార్చుతున్నారని వేలకోట్ల రూపాయల అవినీతికి పాల్పడడం వల్ల మేడిపల్లి ప్రాజెక్ట్ కుంగిపోయిందని అందువల్ల ఈ రోజు రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ దుస్థితికి కారణమైన బిఆర్ఎస్ నాయకులు రైతుల వద్దకు వెళ్లినప్పుడు క్షమాపణ చెప్పాలని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ విలేఖరుల సమావేశం లో కొరివి అరుణ్ కుమార్,బానోతు శ్రవణ్ నాయక్,బొబ్బిలి విక్టర్,దండి రవీందర్,కుర్ర పోచయ్య,జీడి రమేష్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దన్న సింగ్,బత్తినీ చంద్రయ్య,మెతుకు కాంతయ్య,విద్యా సాగర్, కూన దామోదర్, షబానా మహమ్మద్, ముల్కల కవిత,జ్యోతి రెడ్డి, మంజుల, తిరుమల, రజిత రెడ్డి, పొరండ్ల రమేష్,నెల్లి నరేష్, సర్వర్ ఖాన్,కీర్తి కుమార్, పెద్దిగారి తిరుపతి, శేహెన్షా, ఇమ్రాన్,కొట్టే ప్రభాకర్, గడమల్ల శ్రీనివాస్,మామిడి సత్యనారాయణ రెడ్డి, అశ్రఫ్, మహమ్మద్ భారీ, బషీర్,జిలకర రమేష్, లింగంపల్లి లక్ష్మణ్, అజ్మత్, సొహెల్, సాయిరాం, ఆంజనేయులు పాల్గొన్నారు.

## రైతులకు నీళ్లు ఇస్తారా గేట్లు ఎత్తమంటారా తేల్చుకోండి

### కెసిఆర్ దిగిపోగానే రైతులను కాంగ్రెస్ ఆగం చేస్తుంది రైతును ఏడిపించిన రాజ్యం బాగుపడదు

### నీలివ్వకుండా ఓట్ల కోసం వస్తే ప్రజలు ఉరికిస్తారు -హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**హుజూరాబాద్ వాయిస్ టుడే, 2024 ఏప్రిల్3:** తెలంగాణ రైతులకు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే హుజూరాబాద్ నియోజకవర్గం లోని 106 గ్రామాలకు మరో తడి కోసం నీళ్లు అందించాలని, నీళ్లు ఇవ్వకపోతే స్వయంగా తానే గేట్లు ఎత్తుతానని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నియోజకవర్గంలోని కమలాపూర్ మండలం మర్రిపల్లి గూడెం గ్రామంలో మొక్కజొన్న ఎండుతున్న తీరును చూసి రైతుల పక్షాన మాట్లాడారు. ప్రభుత్వం చెప్పిన విధంగానే రైతులు పంటలు వేసుకున్నప్పటికీ సకాలంలో నీళ్లు అందించగా పోవడంతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కెసిఆర్ హయాంలో గత పది సంవత్సరాలుగా నీళ్ల కోసం రైతులు ఏనాడు రోడ్లు ఎక్కలేదని అన్నారు. కెసిఆర్ పదవి నుంచి పక్కకు తప్పుకోగానే రైతులను ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడలేదని త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇంత కింత అనుభవిస్తుందని అన్నారు. రైతుబంధు పూర్తిస్థాయిలో పడలేదని దాంతోపాటు రైతు బీమా, రుణమాఫీ, బోనస్ ఇస్తామని చెప్పి రైతులను నట్టేట ముంచారని అన్నారు. వెంటనే సాగు నీళ్లు ఇవ్వకపోతే రాబోయే పార్లమెంటు



ఎన్నికల్లో ఓట్ల కోసం వస్తే ప్రజలు కాంగ్రెస్ నాయకుల్ని ఉరికిస్తారని అన్నారు. నియోజకవర్గం మొత్తంలో ఒక్క ఎకరం ఎండిన చూస్తూ ఊరుకోనని ఆయన హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పిఎస్ సి ఎస్ చైర్మన్ సంపత్ రావు, జడ్పిటిసి కళ్యాణి లక్ష్మణరావు, పిఎసిఎస్ డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, మాజీ జెడ్పిటిసి నవీన్, మరి పెల్లి గూడెం మాజీ సర్పంచ్ విజయ్ కుమార్ మాజీ సర్పంచ్లు రమేష్ ఏకే తోపాటు రైతులు గ్రామస్తులు టిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



## బోనమెత్తిన ముదిరాజ్ కులాస్తులు

### శివసత్తుల పూనకాల మధ్య డప్పు చప్పుల మధ్య పోచమ్మకు బోనాలు

**వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 03:** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తులు ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. ముదిరాజ్ కులస్తుల కులదైవమైన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని నూతనంగా నిర్మించుకొని విగ్రహ ప్రతిష్ట చేసుకున్న తర్వాత ఆనవాయితీగా గ్రామ దేవత అయిన పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా మహిళలు ఉపవాసంతో ఉంటూ ఇంటికో బోనం నెత్తిన పెట్టుకొని బైండ్ల పూజారుల విన్యాసాల మధ్య శివసత్తుల పూనకాల మధ్య డీజే చప్పుళ్ళతో ఊరేగింపుగా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా యువకులు డిజే చప్పుల మధ్య నృత్యాలు చేస్తూ పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. అనంతరం పోచమ్మ తల్లికి నైవేద్య సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం ముదిరాజ్ కులస్తులు మాట్లాడుతూ అందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో పాడిపంట పిల్లాపాప అందరూ బాగుండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. మహిళలు ముదిరాజ్ కులస్తులు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన రుద్రావరం తాజా మాజీ సర్పంచ్

### బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ వంకాయల భూమయ్య

### కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్



**రాజన్న సిరిసిల్ల జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 3:** వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామ మాజీ సర్పంచ్ ఊరడి రామ్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ వంకాయల భూమయ్య సుమారు 50 మంది బుధవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ప్రభుత్వ విప్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో ఉన్న మాకు సరైన గుర్తింపు లభించలేదు అన్నారు.. గతంలో ఎన్నిసార్లు ముంపు గ్రామాల సమస్యలపై గత ప్రభుత్వానికి విన్నవించుకున్న కనీసం పట్టించుకున్న పాపన పోలేదన్నారు.. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గతంలో ముంపు గ్రామాల సమస్యలపై ఎన్నో ఆందోళనలు ధర్నాలు రాస్తారోకోలు చేశారని,ముంపు గ్రామాల సమస్యలు పై అవగాహన ఉన్న వ్యక్తిగా కేవలం ప్రభుత్వ విప్ ద్వారానే సమస్యలకు పరిష్కారం నెరవేతుందన్నారు.. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వారికి ఘన స్వాగతం పలుకుతున్నా నన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాష్ట్రంలో,దేశంలో పేద బడుగు బలహీన వర్గాలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కొత్త పాత అనే తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు..

## నూతన వధువు-వరులను ఆశీర్వదించిన ఝూన్సీ-రాజేందర్ రెడ్డి



**తొర్రూర్ ఏప్రిల్ 03 వాయిస్ టూడే:** తొర్రూర్ పట్టణాని కి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు రాంబాబు వివహామహోత్సవంలో పాల్గొని నూతన వరుడు రాంబాబు ని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన నియోజక వర్గ ఇంఛార్జ్ ఝాన్సీ-రాజేందర్ రెడ్డి తొర్రూర్ మండలం లోని శ్రీనివాస గార్డెన్ లో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రవి కూతురు వివహమహోత్సవాని కి హాజరై నూతన వదువు-వరుల ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ చేసిన నియోజక వర్గ ఇంఛార్జ్ ఝాన్సీ-రాజేందర్ రెడ్డి ఝాన్సీరెడ్డి,నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు, మండల పట్టణ పార్టీ ముఖ్యనాయకులు, యూత్, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో ఆడేపు ఓవర్సీస్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

**వరంగల్ ఏప్రిల్ 03 వాయిస్ టుడే ప్రతినిధి:** శారీర ధృఢత్వానికి మానసిక ఉల్లాసనికి క్రీడలు ఎంతో సహకరిస్తాయని ఆడెపు ఓవర్సీస్ సీఈవో డాక్టర్ ఆడెపు మధుసూదన్ అన్నారు. వేసవికాలం సందర్భంగా బొల్లికుంటలోని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఆడేపు ఓవర్సీస్ ఆధ్వర్యంలో క్రీడ పోటీలను నిర్వహించారు. కబడ్డీ, కోకో, క్రికెట్ క్రీడలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ క్రీడలలో సుమారు 500 మంది విద్యార్థులు ఉత్సహంగా పాల్గొన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ, తృతీయ, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ఆడెపు ఓవర్సీస్ అధినేత డాక్టర్ మధుసూదన్ అందజేశారు.



# మీలో ఒకడిగా ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తా..

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**

**జోగపూర్ గ్రామంలో పర్యటించిన ప్రభుత్వ విప్**



**చందుర్తి వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 3:** మీలో ఒకడిగా ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.. బుధవారం చందుర్తి మండలం జోగపూర్ గ్రామం లో ఆత్మీయ సమ్మేళనంలో, ఛత్రపతి శివాజీ వర్ధంతి,దొడ్డి కొమురయ్య జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.. మొన్నటి ఎన్నికల్లో నా గెలుపులో భాగస్వామ్యమైన జోగాపూర్ ప్రజానీకానికి చందుర్తి మండల ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.. గత ఎన్నికల్లో అటువైపు వ్యాపారవేత్త లు ధనవంతులు డబ్బుల వర్షం కురిపించిన హేమాహేమీలు ఉన్న మీరందరూ నన్ను మీ బిడ్డగా చూసుకుంటూ మీలో ఒకడిగా కలుపుకుంటూ నా గెలుపుకు తోడ్పాటు అందించారని అన్నారు.గత పాలకులు ఎమ్మెల్యే పదవిని కేవలం వారి హోదాకు చిహ్నంగా వాడుకున్నారే తప్ప మన ప్రాంతం అభివృద్ధికి, ప్రజా సేవ కోసం కాదన్నారు.. గత తొమ్మిదిన్నర సంవత్సరములు అధికారంలో ఉండి మన ప్రాంతానికి చేసింది ఏం లేదన్నారు.. చందుర్తి మండలాన్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు..2009వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని మల్యాల కు తీసుకువచ్చి ఇక్కడి రైతాంగానికి ఉపయోగపడే శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి నిధులను మంజూరు చేపించానని గుర్తు చేశారు.. గత తొమ్మిదన్నార సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో మన ప్రాంతంలో ఒక్క కాలువ కూడా తవ్వలేదని అన్నారు. జోగపూర్ లోని గురునాథం చెరువు, ఆశిరెడిపల్లి పరిధిలోని కొత్త చెరువు,సనుగుల ఎర్ర చెరువు,పటేల్ చెరువు, కలికోట సూరమ్మ చెరువు నిర్మాణం పట్టించుకోలేదన్నారు.. ఆనాడు చేసిన పనులకు కాంట్రాక్టర్లుకు బిల్లులను కూడా సరిగా చెల్లించలేదని,మేము వచ్చాక చెల్లిచమని అన్నారు... జోగాపూర్ పరిధిలోని రైతులకు వర్షాకాలం ఇలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు వీలుగా కల్వర్ట నిర్మాణం చేపడతామని ,హై లెవల్ వంతెనల నిర్మాణం చేపడతామని అన్నారు.. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అందులో భాగంగా వేములవాడ నియోజకవర్గం నుండి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణాన్ని అసెంబ్లీ పుస్తకంలో చేర్చారని గుర్తు చేశారు. త్వరలోనే చందుర్తి మండల పరిధిలోని ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తామన్నారు.రైతు భరోసా పై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తుందని ఇప్పటివరకు 5 ఎకరాలోపు రైతు భరోసా ఇచ్చామన్నారు.. గత ప్రభుత్వం ఏప్రిల్ నాటికి రైతుబంధు ఇచ్చిందని కానీ ప్రస్తుత ప్రభుత్వం ముందుగానే రైతు భరోసా ఇస్తుందన్నారు..మా ప్రభుత్వాన్ని కూల్చుతామని బావ బామ్మర్దులు, ముఖ్యమంత్రి కేసీఆర్ అంటున్నారని, గత పది సంవత్సరాలు అధికారం అనుభవించి నేడు అధికారం కోల్పోగానే మతిభ్రమించి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు.. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజల మద్దతు ఏర్పడిన ప్రజా ప్రభుత్వాన్ని ఏం చేయలేరన్నారు.ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం చలికాలంలో ఏర్పడిందని, వేసవికాలం అయిపోయి వర్షాకాలంలో వర్షాలు పడకుంటే కరువు వచ్చిందంటే ఒక అర్థం ఉంటుంది కానీ ఇప్పుడు వర్షాలు పడడం లేదని వాళ్ళు చేస్తున్న వాదనలో నిజం లేదన్నారు.. వాళ్ళ మాటలు చూస్తుంటే బావా బామ్మర్దులు కలిసి రాష్ట్రంలో కృత్రిమ కరువు సృష్టించాలని కంకణం కట్టుకున్నారని అనిపిస్తుందన్నారు..నేను గతంలో చెప్పినట్టుగానే మీలో ఒకడిగా ఉంటూ మీ కుటుంబ సభ్యుడిగా ఉంటానని గత ఎన్నిక సమయంలో కనిపించిన వారు మళ్లీ ఇప్పుడు కనిపిస్తున్నార అని ప్రశ్నించారు..నేను లోకల్ వాడినని మీ కష్టసుఖాల్లో పాలుపంచుకునే వాడినని అన్నారు.రానున్న రోజుల్లో నియోజకవర్గ పరిధిలో సాగునీటికి, త్రాగునీటికి విద్య వైద్యానికి పెద్ద వేస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్నారు.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు..

## ఓటు వేయకుంటే మీ బ్యాంకు ఖాతా నుండి 350 రూపాయలు కట్..



**వాయిస్ టుడే:** ఓటు హక్కు వజ్రాయుధం అంటారు. తమ అమూల్యమైన ఓటు హక్కును ఉపయోగించుకోని సరైన నాయకుడిని ఎన్నుకోవాలని పెద్దలు సూచిస్తుంటున్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించబడుతుంది. కొందరు ఓటును వినియోగించుకోవడం హక్కుగా భావించి పండుగ చేసుకుంటుండగా.. మరికొందరు మాత్రం దండుగలా భావిస్తున్నారు. ఓటేసే రోజు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, ఆఫీసులు సెలవులు సైతం ఇస్తున్నా.. ఇంట్లోనే కూర్చుంటున్నారు తప్పా.. పోలింగ్ కేంద్రాల వైపు కన్నెత్తి చూడటం లేదు చాలామంది ఓటర్లు. ముఖ్యంగా పట్టణాలు, నగరాల్లో ఇలాంటి బద్ధకస్తుల సంఖ్య ఎలక్షన్.. ఎలక్షన్ నాటికి పెరుగుతోంది. ఈ క్రమంలో సోషల్ మీడియాలో ఓ పేపర్ క్లిప్ తెగ వైరల్‌గా మారింది. దాని సారాంశం ఏంటంటే.. ఈసారి లోక్ సభ ఎన్నికల్లో ఓటు వేయకపోతే మీ మొబైల్ నంబర్‌కు లింక్ చేసిన బ్యాంక్ అకౌంట్ నుంచి రూ.350 కట్ అవుతాయి. ఒకవేళ బ్యాంక్ ఖాతాలేని వాళ్లు అయితే వాళ్ల ఫోన్ రీఛార్జ్ చేయించుకుంటే ఆ రీఛార్జ్‌ల నుంచి డబ్బులు కట్ అవుతాయి. దీనిపై ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం కోర్టు నుంచి అనుమతి తీసుకుంది. ఆధార్ కార్డు ద్వారా ఓటు వేయని వాళ్లని గుర్తించి ఖచ్చితంగా డబ్బులు కట్ చేస్తామని ఎన్నికల కమిషన్ ప్రతినిధి తెలిపారు. దీనిపై కోర్టులో పిటిషన్ వేసినా ఎలాంటి ప్రయోజనం ఉండదు అంటూ ఓ పేపర్ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అయితే ఇది నిజమైన పేపర్ క్లిప్ కాదని స్పష్టంగా అర్థం అవుతుంది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఫేక్ పేపర్ క్లిప్ తయారు చేసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ఇప్పటి వరకు కేంద్ర ఎన్నికల కమిషన్ సైతం ఇలాంటి ప్రకటనలు చేయలేదు. అయితే ఈ ప్రకటనపై నెటిజన్స్ పాజిటివ్‌గా స్పందిస్తున్నారు. ఫేక్ అయినా కరెక్ట్‌గా చెప్పారని అభిప్రాయపడుతున్నారు. ఓటేయమని సెలవు ఇస్తే.. తిని, తాగి ఇంట్లో పడుకుంటూ ఓటేయడానికి మాత్రం బయట అడుగుపెట్టరని తిట్టిపోస్తున్నారు. నిజంగా కేంద్ర ఎన్నికల కమిషన్ ఇలా ఓటుహక్కును వినియోగించుకోని వారి నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేసేలా చట్టం చేయాలని కోరుతున్నారు.

## ఎన్నికలు సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.**



**(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్3):** వచ్చే పార్లమెంట్ ఎన్నికలు జిల్లాలో సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అన్నారు. బుధవారం ఐ డి ఓ సి సమావేశ మందిరం లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూరాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని సక్రమంగా పాటిస్తూ సహకరించాలని జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ఈవీఎం మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు. జిల్లాలో పినపాక-250, ఇల్లందు-242, కొత్తగూడెం-253, అశ్వరావుపేట-184 మరియు భద్రాచలం-180 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 1109 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 1502(%దీఖం), 1582(CUs) ఈవీఎం మరియు 1618(VVPATs) అందుబాటులో ఉన్నవి మొదటి రాండమైజేషన్ ప్రక్రియలో భాగంగా 1385(BUs), 1385(CUs) ఈవీఎం మరియు 1551(VVPATs)లను కేటాయించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం అదనంగా ఈవీఎం కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. ఓటర్లను మద్యం మనీతో ప్రలోభాలకు గురి చేస్తే సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదుదారుని వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. 100 నిమిషాల్లో ఎన్నికల అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు హక్కును నమోదు చేసుకునేలాగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపర్డెంట్లు ధారా ప్రసాద్,రంగ ప్రసాద్, ఎన్ఐసీ సుశీల్, ఎలక్షన్ సిబ్బంది నవీన్, ఆమ్ ఆద్మీ పార్టీ రాంబాబు, భారతీయ జనతా పార్టీ నోముల రమేష్, బహుజన్ సమాజ్ పార్టీ ఎర్ర కామేష్, సిపిఎం పార్టీయు నాగేశ్వరరావు,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్అగర్వాల్మరియు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్3):** పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ ప్రసాద్ హెడ్ కానిస్టేబుల్ ఆఫీసర్ రంగారావు ను ఈరోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న ప్రసాద్ మరియు భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తూ మార్చి 31వ తేదీతో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగింది.గత 35 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఏఎస్సై ప్రసాద్ మరియు హెడ్ కానిస్టేబుల్ రంగారావులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు.అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబాల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు.భవిష్యత్తులో ఏ విధమైన సమస్యలు తలెత్తినా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సైలు నరేష్,మదార్ మరియు జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది రంజాన్ సందర్భంగా నిత్యవసర సరుకుల పంపిణీ




**మేడ్చల్ ప్రతినిధి ( వాయిస్ టుడే ) ఏప్రిల్ 3:** రాబోయే ఉగాది, రంజాన్ పండుగలను దృష్టి లో పెట్టుకొని షర్మిల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు టి.షర్మిల ఆధ్వర్యంలో కొంత మంది సామాన్య నిరుపేద ప్రజలకు ఉచితంగా నిత్యావసర సరుకుల ను పంపిణీ చేశారు. కుల మతాలకు అతీతంగా మేడ్చల్,కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల సుక్కమ బస్తీలో మంగళవారం మరియు బుధవారం రెండు రోజులు షర్మిల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాబోయే ఉగాది రంజాన్ పండుగ లను పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో టి. షర్మిల ప్రసంగించారు. తమ సంపాదనలో సగ భాగం, పేదలకు ఖర్చు పెట్టిన, తనకు తోచిన సహాయ, సహకారాలను అందించాలనే సంకల్పంతో ఏర్పాటు చేసుకున్నదే షర్మిల చారిటబుల్ ట్రస్ట్ అని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం ఏదో ఒక రూపంలో నిరుపేద విద్యార్థులకు,ఆనాద పిల్లల కు ఉచితంగా పుస్తకాలు, పెన్నులు,బ్యాగులు,జామెంటరీ బాక్సులు అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. అనాద వృద్దులకు తమ ట్రస్టు ద్వారా చేపట్టిన అన్నదాన కార్యక్రమాల గురించి వెల్లడించారు.కుల,మత, ప్రాంతాలకు అతీతంగా పేదలకు అండగా నిలబడాలనే ఉద్దేశంతో హిందు, ముస్లిం పండుగ రోజున పేదలందరు సుఖ సంతోషాలతో తమ పండుగలను జరుపుకోవాలని షర్మిల తో పాటు కుటుంబ యజమాని టి.కాలేషా కోరారు. బుధవారం రోజున ఇంటింటికీ వెళ్ళి కొంతమంది పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. దక్షిణ భారత దేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ రషీద్ ద్రావిడ చేతుల మీదుగా నిత్యావసర వస్తువులైన బియ్యం, చక్కెర, సెమియాలు, కొత్త బట్టలను ముందుండి షర్మిల కాలేషా పంపిణీ చేశారు.తమ ట్రస్టు ద్వారా చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలకు స్పందిస్తూ, షర్మిల చారిటబుల్ ట్రస్టు కు సహకరిస్తున్న దాతలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పై కార్యక్రమంలో ఎం. డి. వహీద్ తో పాటు షర్మిల బందు, మిత్ర బృందం పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**తొర్రూర్ ఎస్ఐ కూచిపూడి జగదీష్**


**తొర్రూర్ ఏప్రిల్ 03 వాయిస్ టూడే:** ప్రపంచీ కరణ టెక్నాలజీ పెరుగుతున్న తరుణం లో అదే స్థాయి లో సైబర్ నేరాలు రోజు కు పెరిగి పోతున్నాయని,సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తం గా ఉండాలని తొర్రూర్ ఎస్ఐ కూచిపూడి జగదీష్ తెలియ చేశారు.డివిజన్ కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ బొలగాని.రాములు అధ్యక్షతన నిర్వహించిన సైబర్ నేరాల పై అవగాహన సదస్సు కు ఎస్ ఐ ముఖ్య అతిథి గా హాజరై ప్రసంగించారు.సెల్ ఫోన్ ఇంటర్ నెట్ వాట్సాప్ లో అపరిచిత వ్యక్తులు పంపే లింకుల కు రెస్పాండ్ కావద్దన్నారు.ఆన్ లైన్ లో ఉద్యోగాలు కల్పిస్తాం తక్కువ పెట్టుబడి పెడితే ఎక్కువ డబ్బు లు ఇస్తాం అంటూ చేసే మోస పూరిత ప్రకటనల కు దూరంగా ఉండాలన్నారు.అపరిచిత వ్యక్తుల కు ఒటిపి లు బ్యాంకు ఆధార్ ఇతర సమాచారాలను అందించ వద్దన్నారు.ముఖ్యం గా బ్యాంకు ఖాతా లో లావా దేవి ల పై అప్రమత్తంగా ఉండాలన్నారు.ఆన్ లైన్ మోసం లో నగదు కోల్పోతే 24 గంటల లోపు ఫిర్యాదు చేస్తే తిరిగి డబ్బులు రికవరీ చేసే అవకాశం ఎక్కువ గా ఉంటుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు యువత సెల్ ఫోను,ఇంటర్నెట్ వంటి వ్యాపకాల ను పక్కన పెట్టి కేవలం చదువు కునే దృష్టి సారించాలన్నారు. టెక్నాలజీ చెడు కంటే మంచికి ఎక్కువగా ఉపయోగించు కోవాలన్నారు. సైబర్ నేరాల పట్ల తల్లిదండ్రుల కు అవగాహన కల్పించ వలసిన బాధ్యత విద్యార్థుల పై ఉందన్నారు.కార్యక్రమం లో కళాశాల ఐక్యు ఏసి సమన్వయ కర్త డా.ఏవి రమణ,అధ్యాపకులు డా. సునిల్ తో పాటు పోలీసు సిబ్బంది కళాశాల అధ్యాపకులు,తదితరులు,పాల్గొన్నారు.

## కృష్ణా నదిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**చింతలపాలెం, 3 ఏప్రిల్ 2024):** సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం బుగ్గమాదారం గ్రామ శివారులో బుగ్గ వాగు కృష్ణానదిలో కలిసే చోట గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం వాగు నీటి ఒడ్డున ఉన్నది సుమారు 55 నుండీ 60 సంవత్సరాలు ఉంటాయి. చనిపోయి వారం రోజులు అవుతుంది . చుట్టూ ప్రక్కల ఎవరైనా తప్పిపోయిన ఎడలమిస్సింగ్ అయితే ఎస్సై చింతలపాలం పోలీస్ స్టేషన్లో సంప్రదించగలరు. 8712686047. అంబం గ్రామవాసి వృద్ధుడు అదృశ్యం లి లివాయిస్ టుడే బోధన్ ఎడపల్లి మండలం అంబం గ్రామానికి చెందిన ఎడ్ల పెద్ద అబ్బయ్య తండ్రి అబ్బయ్య వయస్సు 83 కులం ఎస్సీ మాల మంగళవారం నిన్న తేదీ 02.04.2024 నాడు అందజ సాయంత్రం 6:30 గం లకు ఇంటి నుండి బయటకి వెళ్లి ఇంకా తిరిగి రాలేదని అతని కొడుకు ఎడ్ల లక్ష్మణ్ S/o అబ్బయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపారు.

## బ్రేకింగ్ బీజాపూర్ ఎన్‌కౌంటర్ అప్‌డేట్




కోర్చోలి అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇప్పటి వరకు 13 మంది నక్సలైట్ల మృతదేహాలు లభ్యమయ్యాయి. నిన్న సాయంత్రం వరకు 10 మంది నక్సలైట్ల మృతదేహాలు లభ్యమయ్యాయి. ఈ ఉదయం సోదాల అనంతరం మరో ముగ్గురు నక్సలైట్ల మృతదేహాలను సైనికులు స్వాధీనం చేసుకున్నారు. సుమారు 8 గంటల పాటు సాగిన ఎన్‌కౌంటర్ తర్వాత ఇప్పటి వరకు 13 మంది నక్సలైట్ల మృతదేహాలు లభ్యమయ్యాయి. నిన్న ఉదయం నుండి DRG, CRPF, కోబ్రా బెటాలియన్ మరియు బస్తర్ బెటాలియన్ సైనికులతో నక్సలైట్ల మధ్య రోజు సుదీర్ఘ ఎన్‌కౌంటర్.

## శ్రీ పలుగు పోచమ్మ దేవస్థానంలో నేటి నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**వాయిస్ టుడే నర్సాపూర్:** నర్సాపూర్ నియోజకవర్గంలో అతను మండల పరిధిలోని షేరా?న్పల్లి గ్రామ శివారులో గల శ్రీ పలుగు పోచమ్మ తల్లి దేవస్థానంలో బుధవారం నుండి ఈ బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వది నం వారం రోజుల ముందే అమ్మవారిని ప్రత్యేక అలంకరణ విభజించి జాతర ఉత్సవాలు జరుపుతామని ఆలయ అర్చకులు తెలిపారు ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా ఈ జాతర ఉత్సవాలు జరుపుకోవాలని అధికారులు ఆలయ అర్చకులు తెలియజేశారు ఈ జాతర ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు ప్రజలు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ వివో శశిధర్ ఆలయ కమిటీ చైర్మన్ అర్చకులు శ్రీకాంత్ దశరథ్ లక్ష్మణ్ మరియు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.